*Issued on 10-11-'59*



**Volume. III**

**No. 2**

**3rd March, 1959.**
**(Tuesday)**

# Andhra Pradesh Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### Part II—Proceedings other than Questions and Answers

---

CONTENTS


| | | Pages |
|---|---|---|
| Business of the House | ... | 92 |
| Privilege Motion re: Circular issued by the Special District Educational Officer, Nellore | ... | 92- 93 |
| Business of the House | ... | 93- 94 |
| Budget for 1959-60—Voting of Demands for Grants<br>Demand No X—Heads of State, Ministers and Headquarters Staff | ... | 94-118 |
| Business of the House | ... | 118-119 |
| Budget for 1959-60—Voting of Demands for Grants<br>Demand No. X—Heads of State, Ministers and Headquarters Staff<br>—Not concluded | ... | 119-176 |


NOTE: *at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

Printed by Ajanta Printers, Secunderabad
for the Director, Government Printing Press, Hyderabad-A. P.

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES
*[Part II – Proceedings other than Questions and Answers]*
# OFFICIAL REPORT

---

*Thirty-sixth day of the Eighth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Tuesday, the 3rd March, 1959*

The House met at Half Past Eight of the Clock

[MR. SPEAKER IN THE CHAIR]

## QUESTIONS AND ANSWERS

(SEE PART I)

### BUSINESS OF THE HOUSE

మిస్టర్ స్పీకర్ : Business Advisory Committee వారు 26 వ తేదీన సమావేశం అయినప్పుడు Andhra Pradesh General Sales Tax Act (Amendment) Bill ను మార్చి 18 వ తేది మధ్యాహ్నం 4 గంటలకు పూర్తి చేయడానికి నిర్ణయించారని తమకు మనవిచేస్తున్నాను.

### PRIVILEGE MOTION RE : *Circular issued by the Special District Educational Officer, Nellore*

శ్రీ కె. వెంకటరెడ్డి : అధ్యక్షా, నేను Privilege Motion యిచ్చినది ఏమైనది ?

మిస్టర్ స్పీకర్ : ప్రకటించడానికి Privilege Motion యిచ్చినందువల్ల Privilege అంటే చాలా serious matter. Privilege ఇవ్వడం వల్ల మనకు ఎంతో అయినా నేను ఈ విషయమును పరిశీలించి అవసరమైతే D.E.O. పంపిన circular యిచ్చారట్లు వారిని మందలించడమో చేయవలసి వుంటుంది అని

ఒక గౌరవ సభ్యుడు : Privilege Motion అని వ్రాసి ఉన్నది.

మిస్టర్ స్పీకర్ : Privilege Motion క్రిందకురాదు. మంత్రిగారితో అంటే మీరు గట్టిగా Privilege Motion అనే అంటున్నారు. సభలో Privilege Motion క్రింద రాదని చెప్పాను కనుక ఆ విచారణ రానేరాదని నేను మళ్ళీ చెబుతున్నాను.

## BUSINESS OF THE HOUSE

*Mr. Speaker :* Sri Gollakota Narasimha Murty has written to me as follows :

"As I have decided to join the Congress, I request you to give me a seat on the Congress benches."

Do you agree to take him in.

*Sri N. Sanjeeva Reddy :* Yes Sir, I agree.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం) : ఇంకా 'crossing of the floor' ఏమన్నా ఉన్నవా ? ఇట్లాంటివి ఏవైనా ఉంటే వారానికి ఒక రోజు announce చేస్తే బాగుంటుందేమో.

మిస్టర్ స్పీకర్ : వస్తే చెపుతాను. మీకు చెప్పకుండా దాచి నేనేమి చేయడంలేదు. నేను మీ తరఫున ఆధారి తరఫునా...

శ్రీ ఎన్. కె. వి. కృష్ణారావు (తాడేపల్లిగూడెం-జనరల్) : రెవెన్యూ మంత్రిగారు స్వయంగా present చేశారుకూడ.

మిస్టర్ స్పీకర్ : గొల్లకోట నరసింహమూర్తిగారు వారి రోజులు కాంగ్రెసులో ఉన్నవారే. తరువాత independent అయినారు...

శ్రీ జి. నరసింహమూర్తి (అమలాపురం - జనరల్) : అధ్యక్షా, గౌరవ సభ్యులు విశ్వేశ్వరరావుగారు యింకా 'crossing of the floor' ఏమైన ఉన్నదా అన్నారు. నేను ఏ పార్టీకి సంబంధించిన వాడిని కాను. ప్రజలు నన్ను స్వతంత్ర సభ్యుణ్ణిగా ఎన్నుకొన్నారు. నేను కాంగ్రెసులో చేరడం వా constituencyలోని ప్రజలందరికి యిష్టమే. నేను ఏ పార్టీలోనుంచి ఏపార్టీలోకి వెళ్ళలేదు కనుక యిందులో crossing అనే సమస్యలేదు. కృష్ణారావుగారు రెవెన్యూమంత్రిగారు యిస్నారన్నారు. దానికంటే మించి ఉన్నదన్నమాట.

మిస్టర్ స్పీకర్ : ఎవరుయిచ్చినా మించి ఎక్కువ తక్కువ కాదు. Member యిష్టం వచ్చినచోటికి మార్చుకోవచ్చు. ఒక పార్టీలోనుంచి యింకో పార్టీలోకి ఎవరువచ్చినా క్రాసింగే. కమ్యూనిష్టులోనుంచి కాంగ్రెసులోనుంచి, Independentలో నుంచి కాంగ్రెసుకు వచ్చినా క్రాసింగే. అందులో unparliamentary మాటలేమి వచ్చినట్లు లేదు.

శ్రీ పిల్లలమర్తి వెంకటేశ్వర్లు (నందిగామ) : On a point of order, Sir, మంత్రులు ఎవరైన రాజీనామా యిచ్చినప్పుడు statement యివ్వడం సాంప్రదాయం. అంతేగాని ఒక మెంబరు యిక్కడనుంచి అక్కడకుపోతే statement చేయడం...(Interruption) వారు statement యిచ్చారు.

మిస్టర్ స్పీకర్ : Statement ఏమిచేయలేదు. అడ్డదిడ్డప్రశ్నలు మొదలు పెడితే వారేదో చెప్పాల్సివచ్చింది.

శ్రీ పిల్లలమర్తి వెంకటేశ్వర్లు : కాంగ్రెసులోనుంచి యిక్కడికి వచ్చినా కూడ chance యివ్వమని అడుగుతున్నారు.

మిస్టర్ స్పీకర్ : మీరు అక్కడికి వెళ్ళడానికికూడ chance ఉన్నది దానిలో తప్పేమిలేదు.

శ్రీ పిల్లలమర్తి వెంకటేశ్వర్లు : తప్పులేదనే చెబుతున్నాను. అదేనా point of order. మీరు announce చేసి తీర్పుయిచ్చారు. కనుక దానిని అంగీకరిస్తున్నాం. మంత్రులు రాజీనామా యిచ్చినప్పుడు statement చేస్తారు. అది సాంప్రదాయం. వారు 'అందరు చేయవచ్చు' అంటున్నారు. అక్కడనుంచి వచ్చినవాళ్ళు. ఇక్కడనుంచి వెళ్ళినవాళ్ళు statements చేసేటట్లయితే ముఖ్యంగా Budget సమావేశంలో time ఒక పెద్ద factor కనుక అది తగ్గుతుందని మనవిచేస్తున్నాము. మీరు allow చేస్తే సమ్మతమే.

మిస్టర్ స్పీకర్ : నేను allow చేయలేదు. Statement అంటూ ఏమిలేదు. ఇటువంటిది statement కాదు. అయన ఏదోఅన్నారు. దానికి జవాబు చెప్పాను. దీనికి దానికి చెల్లు. Now, let us proceed.

## BUDGET FOR 1959-60

## VOTING OF DEMANDS FOR GRANTS

### *DEMAND No. 32—Heads of State, Ministers and Headquarters Staff*

*శ్రీ పిల్లలమర్తి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, General Administration ను గురించి చర్చించేటప్పుడు ముఖ్యమంత్రిగారు, ఆర్థికమంత్రిగారు అక్కడ లేరు. ఆ విషయం నేను ప్రస్తావించాను. వారికి తరువాత యిరవు మంత్రులు ఉన్నారు. వారిలో ఇద్దరు వచ్చి వారు యిచ్చిన సమాధానం వినడమో, లేక వారి వాయిదా తీసుకుపోయి మీరు మాట్లాడుతుంది [illegible] Rules Committee [illegible]

తున్నాయి. వీటిని గురించి కొంచెం దీర్ఘంగా చర్చ సాగాలని నేను మొదటి నుంచి తెలియజేస్తున్నాను. ఈనాడు ప్రభుత్వోద్యోగస్థులంతా బ్రహ్మాండమైనటువంటి ఆందోళన చేస్తున్నారు. అది న్యాయమా, కాదా అనే సమస్య కూడ మన ఎదుట ఉన్నది. ముఖ్యమంత్రిగారు, బ్రహ్మానంద రెడ్డిగారు దానికి సరైనటువంటి సమాధానం చెపుతారేమోనని ఆశించాము. వాదనలకు తావివ్వకుండా ప్రభుత్వోద్యోగులు నిర్వహించవలసినటువంటి ప్రధానమైన పాత్రను దృష్టిలో పెట్టుకొని దీనిని settle చేయడానికి ఏవైనా మార్గాలు ముఖ్యమంత్రిగారు గాని, ఆర్థికమంత్రిగారు గాని తెలియచేస్తారేమోనని ఆశించాము. గాని ముఖ్యమంత్రిగారి ఉపన్యాసంగాని, ఆర్థికమంత్రిగారి ఉపన్యాసం గాని దీనిమీద ఏమి చెప్పలేదు. ఆనాడు మనం చర్చించే సమయానికి N.G.Os. కు ఏదో ఒక రకమైనటువంటి వాగ్దానం ఆర్థికమంత్రిగారు చేసినట్లు పత్రికలలో పడ్డది. చూశాము. మొత్తంమీద తమతో మాట్లాడినట్లు ఆర్థికమంత్రిగారు కూడ తెలియజేశారు. వారు వాగ్దానం ఏ రూపంలో చేశారో ఏమో. గాని అన్నింటి కంటె ప్రధానమైనది—అసలీ సమస్యను పరిష్కారం చేయాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉన్నదా? లేదా? లేకపోతే false sense of prestige మీద ఆధారపడి state కు అంతా నష్టం వచ్చే విధంగా ఉన్న తన విధానాన్ని ప్రభుత్వం తీర్చి దిద్దుకోబోతున్నదా? అనేది ఈరోజున ఉన్నటువంటి ప్రధాన సమస్య. దానికి ఈ బడ్జెట్ సమావేశం జరుగుతున్నప్పుడే ఏ రకమైనటువంటి సమాధానం తేకుండా ఏమి జరగనట్లు భావించి ఊరుకోవడం సవ్యంగా లేదు. మొన్న ఇక్కడ quit work day జరిగినప్పుడు ఆంధ్రప్రదేశ్ నలుమూలల అటు శ్రీకాకుళంనుంచి ఇటు ఈచివరిదాక అన్నిచోట్ల ప్యూన్లుగాని, గుమాస్తాలు కాని తాసిల్దార్లు కూడ లేనటువంటి ఆఫీసులు ఉన్నాయి. ప్రభుత్వం దీనిని ఒక challenge క్రింద తీసుకోవచ్చు. మన ప్రభుత్వానికి master and servant mentality ఏర్పడ్డదేగాని మనమంతా అంగీకరించినటువంటి సోషలిస్టు దృక్పథంలో ఉండాల్సిన mentality లేకపోవడంవల్లనే ఈరకమైనటువంటి ధోరణిని తీసుకువస్తున్నారు. వారు మామీద సమ్మెచేస్తారా? చేసే హక్కు ఉన్నదా అని అడుగుతున్నారు. Socialist దేశాలలోనే కాదు, Britain, West Germany, United States మొదలైన అనేక దేశాలలో ప్రభుత్వోద్యోగస్థులు సమ్మె నోటీసులు యిచ్చి, సమ్మెచేసినటువంటి ఘటనలు, సమ్మె చేయబోయి మానివంటి ఘటనలు ఈనాటికి కూడ ఉన్నారు. అంతమాత్రాన ఆది అపరాధమని అనుకోడానికి వీలులేదు. తమకు అపరిమితమైన కష్టాలు కలిగినప్పుడు ఎవరికైనా హక్కు ప్రభుత్వోద్యోగస్థులకు కూడ ఉన్నదనే సత్యాన్ని ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ "మీరు ఒక సవాల్ చేశారు, ప్రభుత్వం ఎవరు అన్నారు" అనే దానినే వ్యంగంగా మీరు [illegible]

చెబుతున్నాను. ప్రభుత్వం ఎవరు అంటే - మేముకూడ ప్రభుత్వమే. ఈ దేశం నాది అని చెప్పినప్పుడు దేశంలో ఉన్నటువంటి యిళ్ళు, అందరి ఆస్థులు అన్నీ నావే అవుతాయా ? కాదు. దేశభక్తి ఏ విధంగా అందరి యొక్క సొత్తో, ఆ విధంగానే ప్రభుత్వాన్ని నిర్వహించవలసిన బాధ్యతకూడ అందరిమీద ఉన్నది. "ఇది మా ప్రభుత్వం. దీనిని నిర్వహించవలసిన బాధ్యత మా మీదకూడ ఉన్నది. మా కర్తవ్యాన్ని మేము నెరవేరుస్తాం" అనేటటువంటి ధోరణిలో వాళ్ళు చెపుతూఉంటే, ప్రభుత్వంమీద పెద్ద సవాల్ చేశారని, సంజీవరెడ్డి ప్రభుత్వం కాదని, తామే ప్రభుత్వం అన్నారని ఈ విధమైన వంకర టింకర అర్థాలు తీయడం ఏ విధంగాను సరికాదని లేదని నేను వారికి తెలియజేస్తున్నాను. ఆ విధమైన prejudicial mind తో ఆలోచించకుండా అసలు వారికి కష్టాలు ఉన్నాయా, లేవా ? లేకపోయినట్లయితే ఆంధ్ర దేశంలో అన్నీ మూలనుంచి ఈ Pay Committee Report మాకు వద్దు, వేరే Pay Commission ను వేయండి. లేదా మేము సూచించిన సవరణలు carry on చేయండి అని ఎందువల్ల కోరుతున్నారో ఆలోచించవలసిన అవసరం ఉన్నదని నేను మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. కాని ఆవిధంగా ఆలోచించడం జరగలేదు. అసలు ఈ Pay Committe ని వేయడంలోనే కొన్ని పొరపాట్లు జరిగినాయనియిదివరకే చెప్పాం. Terms of reference యివ్వడంతోనే Pay Committee యొక్క కాళ్ళు చేతులు కట్టి మూల కూర్చో బెట్టారు. Terms of reference యివ్వడంలోనే చాలా defectjve terms యిచ్చారు. Central Pay Commission ను చూచినా కేరళగవర్నమెంటు నియమించిన Pay Commission ను చూచినా, ఇటీవల Madras Government నియమించిన Pay Commission లో అయినాసరే, "మాకు ఆర్థిక విషయాలమీదు చూపించండి" అని చెప్పినటువంటి Pay Commission గాని, మరొక్కటిగాని ఎక్కడ లేదు. Central Pay Commission Report లో వున్నయొక్క service conditions ను పెద్ద చూపించాఉన్నది. 1500 categories ఉన్నాయిట్లు వీటిని చాలా తగ్గించాలి, కేలవులు, house rent allowance ఈ సౌకర్యాలు ఏవి చేయాలి, ఏవి చేయకూడదు అనే టటువంటి విషయాలు చూపించారు. కేరళ Pay Commission లో కూడ అవే విషయాలు తెలియజేశారు. Housing accommodation యివ్వకపోయినట్లయితే house rent allowance యివ్వాలా, వద్దనాలా చేయాలి ? D. A. ఎంత ఉండాలి ? ఇవి చూడమని Pay Committee ని చెప్పినాని, మాకు ఆర్థిక విషయాలు చూపించండి అని Pay Committee

ఇటీవల మద్రాసు ప్రభుత్వం ఒక Pay Committee ని నియమించినది. వారు కేంద్రం యివ్వనున్న సహాయాన్ని దృష్టిలో పెట్టుకొని స్కేల్సు నిర్ణయించారు. కాని మన Pay Committee వారేమి చేశారు? కేంద్రానికి వార్నింగు నిచ్చారు. మేము యివ్వబోతున్న అధ్వాన్నమైన జీతాలను దృష్టిలో పెట్టుకుని మీరు యివ్వబోయేది ఎక్కువ వ్యత్యాసము లేకుండా చేయమని వార్నింగు యిచ్చారు. నేటి పరిస్థితులను ఏమాత్రం దృష్టిలో పెట్టుకొనకుండా మన Pay Committee వారు వ్యవహరించారని చెప్పడానికి చాల బాధ పడుతున్నాను. ఇది ఒక పార్టీకి సంబంధించిన వ్యవహారం కాదు. ముఖ్యమంత్రిగారు అన్నారు. "ఎంతయినా యివ్వవచ్చు. డబ్బు ఎక్కడనుండి వస్తుంది యివ్వడానికి?" అని. అయితే ముఖ్యమంత్రిగారిని ఒక ప్రశ్న అడుగుతున్నాను. దేనిని దృష్టిలో పెట్టుకుని మద్రాసు ప్రభుత్వం తమ ఉద్యోగులకు 7 రూపాయలవరకు పెంచింది. అక్కడమాత్రం అభివృద్ధి కార్యక్రమాలు లేవా? కేంద్రం యింతకుముందు యిచ్చే జీతాలు చాల ఎక్కువని అందరికీ తెలుసు. వారు యింకను 5 రూపాయలు వెంటనే పెంచడమేగాక, 300 రూపాయలకు లోపు వున్న వారి జీతాలు పెంచడానికిగాను ఒక కమీషన్‌ను ఎందుకు వేశారు? వారికి మాత్రం అభివృద్ధి కార్యక్రమాలు లేవా? ఈ విధంగా వుద్యోగులకు జీతాలు తగ్గించడంకూడ అభివృద్ధి కార్యక్రమంక్రిందకి వస్తుందా? ఈ వేయియాలన్నీ ముఖ్యమంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను. "స్కేల్సు తగ్గినవా?" అని ప్రశ్నిస్తున్నారు. అవును. చాల వరకు తగ్గాయి. 50, 60 వరకు వున్న గ్రేడ్సును 12 గ్రేడ్సుకు తగ్గించారు. దీంట్లో ఒక చిక్కుకూడ వుంది. అవసరమా, అనవసరమా, అనేది వేరే విషయం. గ్రేడ్సు ఎట్లా తగ్గించాలి? అనేది ప్రధానమైనది కాదు. పోనీ తగ్గించినా అన్నీ సక్రమంగాకూడ లేవు. ఈ విధానము అవలంబించడమువలన కొన్ని కేటగిరిస్ ఎఫెక్టు అవుతాయి కనుక దీనిని అవలంబించకూడదని సెంట్రల్ పే కమిషన్, కేరళ పే కమిషన్‌ల యొక్క రిపోర్టులు చూస్తే తెలుస్తుంది. 250 కు క్రింద వున్నదానిని కేరళ ప్రభుత్వం 22 స్కేల్సుకు తగ్గించింది. మన ప్రభుత్వం 12 స్కేల్సుకు మాత్రమే తగ్గించింది. అందువలన చిక్కులు వస్తాయని మనవి చేస్తున్నాను. ఈ 12 కు తగ్గించడం ఒక [illegible] వల్ల వచ్చే సాధకబాధకాలు చూడకపోవడం ప్రధానమైన లోపం అయింది. దానిని సవరించుకొనవలసిన అవసరం ముందని విజ్ఞప్తి చేస్తున్నాను. దీనికి ఆర్థికమంత్రిగారు చెప్పింది ఏమాత్రం నమ్మశక్యంగా లేదని మరొకసారి చెప్తున్నాను. ఈ రోజున negotiation జరిగినప్పుడు Chief Secretary కాదులు Chief Minister అని అచ్చు తప్పుపడింది. అని వారు చెప్పుకొన్నారు. వారు బుద్ధిపూర్వకంగానే వేశారని వారు చెప్పడానికి ఏమాత్రం ఆధారముందో వారికి

బోధపడడంలేదు. తరువాత వారు సైక్లోస్టయిల్ చేసి పంచిపెట్టారు. అందులో చీఫ్ మినిష్టరుగాక, చీఫ్ సెక్రటరి అని స్పష్టంగా వ్రాసి వుంది. వారు సక్రమమైన మార్గంలో నడుస్తున్నారు గనుక వారితో రాజీపడి - అంటే యుద్ధం చేసి రాజీ అని కాదు— వారియొక్క కార్యక్రమాలు నెరవేర్చుకొనడానికి మార్గంగా ఆ సమస్యను పరిష్కరించవలసి యున్నది.

**Pay Committee** సిఫార్సులు చాల సంతృప్తికరంగా వున్నాయని మనం మూడు వంతులు యిద్దరము యిక్కడ కూర్చుని తీర్మానం చేయవచ్చు. కాని దానిని అనుభవించే రెండు లక్షలమంది "మాకు సంతృప్తికరంగా లేదు" అని చెబుతున్నారు. తెలంగాణాలోని ఉపాధ్యాయులు, యితర ఉద్యోగులకు ఉన్న ఎక్కువ జీతాలను తగ్గించమని మనమే చెబుతున్నాం. ఆంధ్రలోని వారు సంతృప్తిపడలేదు. ఎవరికీ తృప్తి నివ్వని ఈ రిపోర్టును పట్టుకొని కూచోడ మెందుకో నాకు అర్థంకావడంలేదు. శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు స్వయంగా కూర్చుని కష్టపడి తయారుచేశారు గనుక వారికి ఆ రిపోర్టుపై ప్రేమ, అభిమానం వుండడం సహజం. దానికి వారిని తప్పు పట్ట నవసరంలేదు. నాలుగు కోట్ల రూపాయలు యస్. జి. వోలకు యివ్వడానికి అవుతుంది అన్నారు. ప్రభుత్వం వారిచ్చిన లెక్కల ప్రకారమే అంతమొత్తం కాదని బుజువుచేయడానికి అవకాశముంది. శ్రీ బానోజీరావుగారు యిదేవిధంగా చెప్పారు.

**House rent allowance** విషయమై రెండు మాటలు చెబుతాను. **House rent allowance** ఎందుల్లో **merge** చేసినప్పటికి, దాదాపు కోటి రూపాయలు దానివలన **saving** అయినప్పటికి, దానిని **Pay Committee Report** లో ఎక్కడా ఉదహరించలేదు.

[illegible] నాలుగుకోట్ల పన్నెండు లక్షలవరకు అదనంగా ఖర్చు అవుతుందన్నారు. రూపాయలు [illegible] మీ లెక్కల్లో [illegible] లక్షం రూపాయలు ఎంతమాత్రం కాదని బుజువు చేయవచ్చు. ముఖ్యమంత్రిగారు అన్నారు—ఎక్కడో తిండిలేక అల్లాడిపోయేవారి పరిస్థితిని గురించి ఏమాత్రం విచారించకుండా బంధువులపై సోదరప్రజలపై ఏమాత్రం అభిమానంలేని యస్. జి. ల విషయంలో [illegible] అనేవిధంగా వారు చెప్పారు. అందుకు వారిని [illegible] నిందిగా అడుగుతాను. ఈనాడు ధరలు విపరీతంగా [illegible] తోటి ఉద్యోగస్థులపట్ల వారికి [illegible] కాబట్టే [illegible]

నీకమే బాగుపడుతుందిగదా. ఆవిధమైన చర్యలుకూడ తీసుకోవడంలేదు. ఊరికే కబుర్లు చెప్పడంవలన ప్రయోజనంలేదని మనవిచేస్తున్నాను.

ఈరోజున ప్రధానసమస్య పేస్కేల్సు మంచివా? చెడ్డవా? ఎంత వస్తుంది? అని గాదు. దానిపై చర్చకుకూడ మేము సిద్ధంగా ఉన్నాం. నాకు తమరుయిచ్చిన యీ పదిహేను నిముషాల వ్యవధిలో ఎన్నివిషయాలు చెప్పగలను? కార్పెంటర్ నుండి కుక్ వరకు అందరిజీతాలు తగ్గాయన్నది న్యాయం. ఆవిషయం రిపోర్టుచూసిన వారెవరికైనా తెలుస్తుంది. అయితే పెద్దజీతాలు పొందే చీఫ్ సెక్రటరీ, మంత్రుల జీతాలుకూడా తగ్గిస్తే వీరికి తగ్గించినప్పటికి అందుకు అభ్యంతరముండదు. తమకున్న జీతాలను యింకను పెంచుకొనడానికి ఒకవైపు ప్రయత్నిస్తూ తక్కువగా వున్నవారివి యింకను తగ్గిస్తామనడంలో ఏమి న్యాయముంది? గాంధిగారి సిద్ధాంతం ప్రకారమే అయిదువందల రూపాయిలనుండి వెయ్యి రూపాయలు లిమిట్‌గా పెట్టుకుని పెద్దవారిజీతాలు తగ్గించవచ్చునుగదా? కొంతమంది ఎఫెక్టు అయ్యేవిధముగా ఎందుకు తయారు చేయాలి? ఈకమిటీ రిపోర్టులో లూప్‌హోల్సు వున్నాయి. అవి ఎవరికిపడితే వారికి గ్లేరింగ్‌గా అవుపడుతున్నాయి. జూనియర్సు సీనియర్సుకంటె ఎక్కువ జీతం పొందుతారు. ఈ అవకతవకలన్నీ ఎందుకు వచ్చినవి?

ఈ రిపోర్టులో ఒక ఫార్ములాను కూడా ప్రవేశపెట్టాము. అది హౌస్ రెంట్ అలవెన్సును ఇందులో కలిపివేయడం. ఎక్కడయినా యీ అలవెన్సులు డి. ఎ. లో కలపడం చూశామా? వారు తమరిపోర్టును ఎవరూ చదవలేదనుకుంటున్నారేమో! మేము చదివామని చెప్పినా వారునమ్మరు. వారు ఇతర కమిటీల రిపోర్టులు చదివారా? ఈవిషయానికి సంబంధించి సెంట్రల్ పేకమిషన్ ఏమి సిఫార్సుజేసింది? అంతా యీ అలవెన్సు విషయంలో ఎందుకు పట్టుబడుతున్నారు? ప్రభుత్వం కొంతమందికి ఇబ్బుకట్టించింది. జీతంలో పదోవంతు వారిజీతాలనుండి తీసుకుంటారు. దీనివలన బయటవుండేవాళ్లు ఎక్కువ యిచ్చుకోవలసివస్తుంది. ఈ డిస్పారిటీస్ కలిగేవిధంగా.....

ఆర్థికమంత్రి (శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి): అసలు హౌస్ రెంట్ అలవెన్సు ఎందుకు యిస్తున్నారు? దాని సిద్ధాంతమేమిటో కొంచెంచెప్పగలిగితే గమనించారా? కేరళలో హౌస్ రెంట్ అలవెన్సు పార్ట్ చేశారా? లేదా?

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు: సవివరంగా అడుగుతారనే కేరళరిపోర్టు ప్రతిని తీసుకవచ్చాను. ఇక్కడవుంది. శాపలమునంచే చేస్తారా వారికి ఇచ్చేదేస్తాను. స్పీకర్ గారి ఎదుట అడిగా మాట్లాడి మాకు తెలియకుండా చేస్తారేమంటే? అంటే అందుకూ తయారుకాదు. వాటిన్నీ ఈ శీర్షికలో సమయములో ఎన్ని విషయాలు మనవిచేయగలము. కేరళలో ఒకాక్క రెంట్ అలవెన్సు

వెన్ను మెర్జి చేశారా? లేదా? అని మంత్రిగారు ప్రశ్నించారు అక్కడవారు — క్లాసు—4 ఎంప్లాయీస్‌కు హౌసింగ్ అకామొడేషన్ ప్రొవైడ్ చేయుడమా? లేక హౌస్ రెంట్ అలవెన్సు యివ్వడమా? అని ఆలోచిస్తున్నారు. వారు ఒక నిర్ధారణకొచ్చి ఈ రెండింటిలో ఏదో విధముగా చేయడానికి తయారవుతున్నారు. పోని మన ప్రభుత్వం ప్రొవైడ్ చేయడానికి ముందుకు వస్తుందా?

వెయిటేజ్‌కు సంబంధించి మంత్రిగారు కేరళ ప్రభుత్వం మీద ఒక విషయం చెప్పారు. పబ్లిక్ ప్లాట్‌ఫారంమీద మంత్రి బ్రహ్మానందరెడ్డిగారు ఏమి చెప్పినా ఫర్వాలేదు కాని ఇక్కడ చెప్పేటప్పుడు మాత్రం కేరళ పేకమిటీవారి రిపోర్టును పూర్తిగా పరిశీలించి అందులో ఏమి ఉన్నదో ఎగ్జాక్టుగా అదే చెబితే బాగుండేది. "ఇదివరకటి పే కమిటీ సూచనలమేరకు స్కేల్సు రివైజ్ చేసి దీనికి వెయిటేజ్ యిప్పుడు యివ్వడం జరిగింది. అనామలీస్ వచ్చినప్పుడల్లా సవరించుకుంటుండాలి. కనుక ఎప్పటివో గ్రేడ్సు ఆఫ్ పే స్కేల్సును దృష్టిలో పెట్టుకుని యిప్పటి స్కేల్సు నిర్ణయిస్తే బాగుండదు. ముసలివాళ్లు అయినవారికి ఇప్పుడు స్కేల్సు పెంచినప్పటికి లాభం ఉండదు కాబట్టి వారికి ఈ ప్రత్యేక సదుపాయం కల్పిస్తున్నా" అని వారంటున్నారు. మన ప్రభుత్వం మాత్రం వాళ్ళు చచ్చిన తరువాత ఎప్పుడో ఇస్తామంటున్నది. వాళ్ళు స్వర్గానికి వెళ్ళాక మీకా స్కేల్సు ప్రకారం యిచ్చారా లేదా అని అక్కడ అడగాలి. అంతేగాని, దీనివలన లాభ మేమీ లేదని మనవి చేస్తున్నాను.

హౌసింగ్ ఎకామొడేషన్‌కు సంబంధించి ఒక విషయం చెబుతాను. పోలీసువాళ్ళకు కట్టినట్లుగా ఎన్. జి. ఓ. లకు కూడ ఇళ్ళు కట్టండి. లేకపోతే ఫ్లాటుగుడెసెలు వేయండి అందులో ఉండమనండి. అందుకుకూడా సంతోషమే.

ఆర్థోజన H R.A. ను జీతంతో merge చేయడంవల్లవ అనేక బాధకాలు వచ్చాయి. కేరళ గవర్నమెంటు తెనిపడేమిటి? మంద్రయ్యగారు చెప్పినది ఏమిటి? కేరళలో ఉన్న పరిస్థితులనుబట్టి, అక్కడి set up ను బట్టి వనరులనుబట్టి, వీళ్ళనుబట్టి ప్రభుత్వం తగు విధంగా సరిదిద్దుతున్నది. దానినిబట్టి ఇక్కడ justify చేయాలంటే ఎట్లా కుదురుతుంది? అక్కడకు పోయి చేయాలి కాని, ఇక్కడ, యీ పరిస్థితులలో చేయడానికి వీలుంటుందా? బ్రహ్మానందరెడ్డిగారు యీ చిన్న విషయాన్ని కూడ మరచిపోయి, తమకు Criminal Lawyer గా ఉన్న అనుభవాన్నంతా మనమీద ప్రయోగిస్తామంటే ప్రజలకగలమా? H R.A. ను merge చేయడంవల్లనే మాకు కష్టాలు వచ్చాయి. కొంతమంది rented houses లో ఉంటారు. వారు ఎక్కువ ఇచ్చుకోవలసి వస్తుంది. వాళ్ళు ఖాళీ చేసేటప్పుడు మేము term చేయవలసి

వస్తుంది. ఇటువంటి ఇబ్బందు లున్నాయి. అసలు H.R.A. ఇవ్వడంలోని basic principle ఏమిటి? పట్టణాలలో house rents చాల ఎక్కువగా ఉంటు న్నాయి. కొన్నిచోట్ల 40 రూపాయల అద్దె ఇచ్చుకొంటేనే గాని ఇల్లు దొరకదు. 40 రూపాయలు ఇంటి అద్దె ఇచ్చుకొని యింక ఎట్లా బ్రతకగలడు? అందువల్ల 'A part of it is being met by the Government'. That is the principle involved in giving H. R. A. అయితే "H. R A ను జీతంతో merge చేశాము కదా, ఎక్కడకు పోయింది? అంటారు. Then, what about the new people? ఇప్పు డున్న దానితో అయిపోతుందా? ఒక Pay Committee ని నియమించారు. ఆ కమిటీ రిపోర్టు బాగాలేదు, ఇంకొక కమిటీని వేయమంటే బాధపడుతున్నారు. కనీసం ఆ రిపోర్టును తిరిగి పరిశీలించడానికైనా మానసికంగా బాధపడే పరిస్థితులలో ఇంకొక Pay Commission ను నియమించడం సాధ్యమా?' Experts తో మరొక కమిటీని ఏర్పాటుచేయమని చెన్నా రెడ్డిగారు చెప్పారు. అంటే మంత్రిగారు experts కాదని మా అభిప్రాయం కాదు. వారు రాజకీయాలలో మంచి experts అని అందరకు తెలుసు. ఆ నిపుణత అంతా ఇక్కడ ఎట్లా కుదురుతుంది? ఇంజనీరింగు సమస్య ఉందనుకోండి. దానిపరిష్కారంకోసం మనలనందరినీగాని, స్పీకరుగారిని గాని కమిటీగా వేశారనుకోండి. మనకు ఆ సమస్యలకు సంబంధంలేదు, ఇక మన లను ఆ కమిటీలో వేసి ఏమిలాభం? ప్రతి విషయానికి experts ఉంటారు. సెంటర్ లో ఉన్న కాంగ్రెసు ప్రభుత్వానికి యీ సమస్యలు తెలియకనా, లేక అనుభవంలేకనా పెద్ద పెద్ద వారినందరినీ తెచ్చి కమిషనులో వేసినది? ఆ కమిటీవారు ఆలోచించి కొన్నివేల పేజీల రిపోర్టు తయారు చేశారు. "ఇంగ్లండులో ఆరకమైన పరిస్థితి ఉంది. ఇక్కడ యీరకమైన పరిస్థితిఉంది. అందువల్ల మనం యీ విధంగా చేసుకొందాము" అని రిపోర్టులో చెప్పినారు. You may differ from the outlook. You can criticise it. You may accept it or reject it." లేకపోతే ఇదిగో "మేము యీ సంవత్సరం class IV ఉద్యోగులకు ఇస్తున్నాము అని గాని, లేక teachers కు ఇస్తున్నా మనిగాని చెప్పి మిగిలిన N. G. O. ల విషయం తరువాత చూస్తామన్నా అని అయినా మన ప్రభుత్వం చెప్పి ఉంటే బాగుండేది. అట్టువంటి పనులు చేయలేక పోయింది. కేరళగవర్నమెంటులో class 4 వారికి ఇరవైరూపాయలనుంచి నుంచి 40 రూపాయల వరకు ఉన్నది. వారికి D. A. విధిగా యివ్వాలని

అసలు బోధలచుకోలేదు. ఈనాడు సంజీవరెడ్డిగారుగాని, బ్రహ్మానందరెడ్డిగారుగాని ఈ పరిస్థితిని vengeance తోగాని, పట్టుదలతోగాని చూడడం పనికిరాదు. పట్టుగల విడువడమే గొప్పవారి లక్షణం. ఇది అలవాటుచేసుకోమని విజ్ఞప్తి చేస్తున్నాను. పట్టుదలతో కూర్చుంటే ఏమి అగుతుంది? పట్టుదల వదలి, ఇంకొక expert commission ను వేయండి. Chief Secretary నో ఎవరినో మంత్రిగారికి నమ్మకం ఉన్నవారిని కమిటీలో వేయాలి. ఈ మాత్రందానికి పట్టుదలలు, పంతాలు ఎందుకు? పట్టుబట్టి ఎవరిమీద సాధిస్తారు? ఈ దృక్పథం మంచిదికాదని మనవిచేస్తున్నాను. ఇక మా దృక్పథంకూడ చెబుతున్నాను. మంత్రులను ప్రార్థించా. బ్రతిమాలా ఏవిధంగానైనాసరే N. G. O. లకు సహాయం చేయించడానికి మేము పూనుకొన్నాము. ఈనాడు genuine grievances ఉన్నట్లు మేము గుర్తించాము. అవి స్పష్టంగా కనబడుతున్నాయి. ఇప్పటికే scales of pay పెంచాము, ఇంతకంటే ఏమీ చేయలేము అంటారు. ఇచ్చిన scales లో అనేక descripancies ఉన్నాయి. Juniors కు ఎక్కువ జీతం రావడం, seniors కు తక్కువ రావడం జరుగుతోంది. Juniors కు ఎందుకు ఎక్కువ ఇవ్వకూడదు? అంటే అది సబబైన వాదనే అవుతుందా? H. R. A. merge చేయడం, allowances ను తీసేయడం మున్నగునవన్నీ సాకల్యంగా ఆలోచించవలసిన అవసరం ఉన్నది. ఈ విషయాన్ని గుర్తించాలని కోరుతున్నాను మంత్రులు N. G Os. తో సంప్రదించకుండానే ఒక కమిషను వేయవచ్చు బోని, ఇప్పుడు ఏదో 4రోజులలో పరిష్కారం చేస్తామంటున్నారు. Why don't they do it? N. G. Os ఇచ్చిన మెమోరాండాలు కూడ మంత్రిగారిదగ్గర ఉన్నవన్నారు. వాటిలో scales of pay ని తగ్గించడంవల్ల అన్యాయం జరిగిందని ఉన్నది. తెలంగాణాలో నైజాంకాలంనుంచీ రైతులు, పోలీసు కార్మికులు, ప్రభుత్వోద్యోగస్తులు నైజాం ప్రభుత్వాన్ని పోగొట్టవానికి చేసిన ఆందోళనచేసి భ్రమపడి scales of pay ని పెంచుకుంటే విశాలాంధ్ర [illegible] ఆ జీతాలు తీసివేసి అందరూ సేవాకరించి అసహ్యించుకునే మద్రాసు స్కేల్సు తెచ్చి వారి నెత్తిమీద రుద్దుతున్నాము. మద్రాసు స్టేటువారుకూడ మార్చుకోండామని ప్రయత్నంచేస్తున్న scales ను విధానాలను తెచ్చి, వాటిని ఆదర్శంగా ఎంచి వారి నెత్తిమీద రుద్దుతున్నాం. అవి Pay Committee ని నియమించకపూర్వమే తగ్గించాము అంటున్నారు. ఈనాడు ఒక చప్రాసీ జీతం, teacher జీతం చూస్తే [illegible] జరిగిన జగం అవుతుంది. ఈనాడు teacher [illegible] ఒక పెద్ద

ఇప్పుడు ఒక ప్రాజెక్టు కట్టాలంటే ఇంజనీరులు, సిమెంటు, సున్నం కంట్రాక్టరులు ఎవిధంగా అవసరమని ప్రభుత్వం అనుకొంటున్నదో అదేవిధంగా labour కు కనీసమైన జీతాలను నిర్ణయించడంకూడ అవసరం కాదా? వీరికిచ్చే జీతాలు waste అవుతాయా? మిగతావిషయాలలో చేసే expenditure అంతా సక్రమమైనదా? కంట్రాక్టరులు తీసుకోవడం అన్నిటికంటె సక్రమమైనదా? మంత్రులు కాస్త ఆలోచించాలని కోరుతున్నాను. పట్టుదలతో పనులు జరుగవు; పట్టు విడుపు ఉండాలి. నేను ముఖ్యమంత్రిగారికి మనవిచేసేది విన్నవించేది అదే. మాబోటివారితో యుద్ధం చేయడంలో ఖచ్చితంగా పట్టుదలతో ఉండండి. అది రాజకీయనాయకుడుగా చేయవలసినపని. కాని, ప్రభుత్వోద్యోగులమీద, labour మీద పట్టినపట్టుకు విడుపు ఉండాలి. పట్టుదల ఎన్నటికీ పనికిరాదు. ఉద్యోగులు ఒక మెమొరాండం ఇస్తే చింపి అవతల పారేయడం సరైన పద్ధతి కాదు. చదివి దాంట్లో ఏమైనా తప్పులు ఉంటే విమర్శించవచ్చు. He may attack the memorandum if he so chooses. అదేమీ లేకుండా వ్యవహరించడం మంచిది కాదు. ఒకరు కాదు, ఇద్దరు కాదు. 2 లక్షలకు పైగా ఉన్నవారి సమస్య ఇది. ఎవరో ఒకరు చెప్పినందువల్ల వారంతా ఆఫీసులకు మానేశారని అనుకోవద్దు. కమ్యూనిస్టులు చెప్పడంవల్లనే వీరు ఆపని చేశారని, కమ్యూనిస్టులకు అంత బలముకూడ ఉందని ముఖ్యమంత్రిగారు ఒప్పుకుంటారని నేను అనుకోను. ధరలు పెరిగిపోతున్నాయి. ప్రజలు యీదారుణ పరిస్థితికి తట్టుకోలేకుండా ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం మద్రాసు ప్రభుత్వంకూడ జీతాలు పెంచుతున్నాయి. మన ప్రభుత్వం మాత్రం కొంతమందికి జీతాలు తగ్గించడం న్యాయంకాదని మనవి చేస్తున్నాను. వారి నిర్ణయాన్ని పునరాలోచించుకోవలసినదిగా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అసలు ఇది చేయిదాటిపోయే సమస్య కాదు. It is the duty of the Government to change it. When so many lakhs of people represented their grievances it is the job of the Government to examine them.

ఈనాడు అన్ని ప్రభుత్వాలుకూడ State Language గా regional language ని చేసుకొంటున్నాయి. మన వ్యాజ్ఞాలు మాత్రం అట్లాగే ఉండిపోతున్నాయి. దీనికి బిల్లు తెచ్చి అమలు చేయవలసిన అవసరం ఉన్నది.

Retrenchment అంటూ ఒక ప్రక్కన ఉద్యోగులమ్మీద పడుతున్నారు. మరి ఇరవైనాలుగు ప్రక్కన ప్రభుత్వానికి ఉద్యోగాలు ఇవ్వడమెందుకు? ఇప్పటికే staff ఎక్కువ అయిపోయింది. కొన్నాళ్ళవరకు నియామకాలను విరమించుకోవాలి. ఇంటర్వ్యూకు పిలిచి ఎందుకు తెప్పుకుంటున్నారు? ఒకడు B. A. pass

అయినవారు చాలమంది ఉన్నారు. వీరు Planning శాఖలోకి పనికివస్తారు, Deputy Panchayat Officers గానూ పనికివస్తారు. ఈ పోస్టులకు selections జరపేటప్పుడు, రెకమెండు చేయబడినవారినే, అవసరమైతే ఒక పరీక్షకు కూర్చోమని, ఎందువల్ల తీసుకోకూడదు? Staff ఎక్కువగా ఉన్నదని తీసేసేటప్పుడు L. D. C. లుగా ఉన్నవారికో, U. D. C. లుగా ఉన్నవారికో Planning section లో గాని Panchayats లో గాని ఉద్యోగాలు ఇచ్చినట్లయితే వారికి promotion ఇచ్చినట్లుగానూ ఉంటుంది. మన సమస్య తీరిపోతుంది కదా! దీనిని గురించి ఆలోచించవలసినదిగా మనవి చేస్తున్నాను.

Circle Inspectors' selection విషయంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని ధేశం నలుమూలలా చెప్పుకొంటున్నారు. ఇది ఒక వుకారులా ఉన్నది. అయితే "మీకు ఎవరు చెప్పారు. మీరు ఇటువంటివి చెప్పకూడదు" అని ఇదివరకే ప్రభుత్వం చెబుతున్నది. కాని ఈనాడు అన్యాయం జరుగుతున్నది. సర్వీసు ఉన్నవారిని, ఏవిధమైన black-marks లేనివారిని గురించకుండా personal interests ను దృష్టిలో పెట్టుకొని, Circle Inspectors' posts కు selection జరుగుతున్నట్లు తెలుస్తున్నది. నా దగ్గర ప్రాతమూలకంగా ఆధారాలు లేవు. దీనిని పరిశీలించాలని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇప్పుడు అన్ని ఉద్యోగాలకు కూడ candidates ను సెలక్టు చేసి, నిర్ణయించే బాధ్యత సర్వీసుకమీషనుకే యివ్వడం చాలమంచిది. Religious Endowment కు సంబంధించి నేను ఉపప్రశ్న వేస్తే "ఆలోచించడానికి కూడ సిద్ధంగా లేము" అని ఆ మంత్రిగారన్నారు. దీనినిబట్టి చాని importance తెలుస్తుంది మంత్రులు గుర్తించి ఉండరన్నమాట. గుర్తించినట్లయితే ఆ మంత్రిగారు అసలు మొదట సమాధానం చెప్పేవారు కాదని నా ఉద్దేశం. Candidates ను ఉద్యోగాలకు nominate చేయడం, select చేయడం మొదలగు అధికారాలు individual departmental heads కు ఇస్తే అవకతవకలు, అన్యాయాలు జరగడానికి అస్కారం ఇచ్చినవారవుతారు కాబట్టి అలా కాకుండా చేయమని కోరుతూ నేను సెలవు తీసుకొంటున్నాను.

**Srimati Masooma Begum (Pathergatti)*: Mr Speaker, Sir, I am surprised to see that so many cu motions have been tabled on a demand on which th Chief Minister had so clearly, so honestly, and so out spokenly laid bare the whole story, as it were. I should have thought that the demand would go uncriticized after certain explanation. Criticism is good, Sir, from

ded it is a healthy and constructive one. Resistance on reasonable grounds is good, as Burke said. But, to resist is the medicine of the constitution and not its daily bread.

Sir, no fresh taxes have been levied and yet this attitude has also not been appreciated and motives had been attributed. Even the devil must be given its due. But the devil can cite scripture for the purpose too. Most of the cut motions deal with the N.G.Os. grievances. I would like to point out here that the Non-Gazetted Employees' Association of the Indian Medicine Department had very sensibly decided not to participate in the quit work campaign. They felt that their duty was to serve and not to hinder, and such attitude is always appreciated. I am sure no Government would ignore the legitimate demands of their people; as the Chief Minister very rightly explained; after all, who are they ? They are their own people. But, if at every step obstacles are put, then no Government can function, least of all a Government of the people, for the people and by the people. Sir, the Chief Minister's speech was a very frank, outspoken and honest one. He made no efforts to beat about the bush. He did not boast of things not done, but only invited and welcomed suggestions. Does it not deserve some encouragement, some appreciation of at least things that so far have been achieved ? The Government's attitude towards N.G.Os. has been described as authoritative, autocratic and arbitrary. Fine elocution of words, I must say. The Finance Minister has given his assurance to look into the matter, and I think we can trust him for that. Another cut motion criticizes the Government for practising groups and discrimination against opposition parties. Sir, I can only refer to the various sub-committees of the Legislature on which the opposition parties have been given equal status and equal chances. And in fact, Mr. Sundarayya has been the Chairman of the Committee on Public Accounts and his work on the Pay Committee has been appreciated and commended. Our ultimate aim is the socialistic pattern of society, and integrity and unity of each individual, apart from his party affiliations is needed to achieve it. We are pledged to provide our people with the bare necessities of life and therefore great responsibilities lie on the people, and more than nationalisation of industries and

services, I would say nationalisation of people is required. Sir, reduction of salaries of Ministers has been suggested, but the salaries and sitting fees of members has been recommended to be increased. Regarding corruption, favouritism and red-tapism also, the Chief Minister has asked for concrete examples and specific cases to be pointed out and drastic action will be taken. No Government would wish to nurture corruption. I am sure, not even the Kerala Government.

In the end, I wish to say that we should be proud of our achievements in the short period of our existence and a lot still has to be done, but only with the co-operation and unity of all the people. Thank you, Sir.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, మన మందరము ఆంధ్రుల ముగా ఒకచోట పర్వడినట్లు అనుకుంటున్నామే కాని, మనము ఆంధ్రులము అని అనుకునే యోగ్యత మన రాజకీయ పరిభాషలో ఎక్కడనుకూడ లేకుండా పోతున్నది. ప్రభుత్వ వ్యవహారం తెలుగులో జరిపే విషయం పదో అమలు జరుపుతాము అని చెబుతున్నారు. ప్రభుత్వము ఆఫీసర్లతో ఒక కమిటిని వేస్తా మని చెప్పారు. వేసినట్లుగా యింతవరకు పత్రికలలో కూడ రాలేదు. దానిని బట్టి చూస్తే యింత జాప్యము ఎందువల్ల జరుగుతున్నదని మనకు తోచుచున్నది. ముఖ్యమంత్రిగారు ఈ విషయమును గురించి ఆలోచిస్తున్నామని చెబుతున్నారు కనుక, యిక యీ విషయమునుగురించి నేను విమర్శించదలచుకోలేదు. కాని అది త్వరలో అమలుజరపండి అని మాత్రము కోరదలచుకున్నాను.

మనకు ఒక గవర్నరుగారు ఉండవలసిందేనని చెబుతున్నారు. వారు [illegible] ఉండాలనో నాకు బోధపడడము లేదు. ఆయన constitutional గా tate కు [illegible]క్రింద ఉండాలని అన్నాడు. పరిపాలనలో break-down స్తుందని నమ్మకము కలిగినప్పుడు మాత్రమే ఆయన ఉండవచ్చునని అంటు న్నాను. Break-down రాకుండా ఉన్నంతవరకు ఆయన దూరముగానే ఉండ వచ్చు. దానికోసము యింత ఖర్చు మనము చేయవలసిన అవసరము లేదు. ఒకవేళ ఆయన ఉండవలసిందేనని అంటారా, అప్పుడు ఆ post ను elected post గా చేయడము మంచిదేమో ఆలోచించమని ప్రభుత్వాన్ని కోరుతు న్నాను. అమెరికాలో కూడ యిలాంటి post ను elected post గా చేశారు. అలాగే మనము కూడ దీనిని elected post చేయటానికి వీలుగా ఉండుంటే మో కేంద్ర ప్రభుత్వముతో సంప్రదించి మనకీ ప్రభుత్వాన్ని కోరుకోవచ్చును. కాదు, ఈ post కు election పెట్టనవసరము లేదంటారా, దీని క్రింద అయ్యే ఖర్చు

చరతి శ్రేష్ఠః తత్తదేవేతరోజనః" అని ఉన్నది. అంశే పెద్దవాళ్ళు ఎంత మంచిపని చేస్తారో తక్కినవారు కూడ అంత మంచిపని చేస్తారట. అట్లాగే ఉన్నతోద్యోగి యైన గవర్నరు తన జీతము, తనక్రింద అయ్యే ఖర్చు తగ్గించుకుంటే, క్రింద వారుకూడ తగ్గించుకుంటారు. అదేవిధముగ మంత్రులు కూడ చేస్తే, క్రింది ఉద్యోగస్థులు తగ్గించుకుంటారు. గవర్నరు ఎట్లాగో తన జీతములో 10 పరసెంటు తగ్గించుకుంటానని అన్నారు. అదేమోదిరి మంత్రులు కూడ జీతములో 10% లేక 20% తగ్గించుకుంటే మంచిది. తగ్గించుకోలేము అని అంశే, అది ప్రయోజనము లేదు. ఖర్చు యథాప్రకారమే జరిగిపోతుంది. నా ఉద్దేశ్యములో గవర్నరుగారు 10% కు తగ్గింపుకు voluntary గా ఒప్పుకుంటున్నప్పుడు మంత్రులుకూడ voluntary గా 500 రూపాయలు తీసుకోటానికి ఒప్పుకోవడము అవసరమని అంటున్నాను. పైఆఫీసర్లు అందరు, మంత్రులతో సహా తమ ఇష్టము వచ్చినట్లు ఖర్చులు చేస్తూఉండి, క్రిందివారిని తగ్గించుకోండి అని చెప్పడము న్యాయము కాదు. మంత్రులు తమ ఖర్చులు తగ్గించుకుని ఇతరులను తగ్గించుకోమని చెబితే, దానియందు విలువ ఉంటుంది. అది న్యాయమైన సలహాగా ఉంటుంది. కాబట్టి మంత్రులు 500 రూపాయల జీతము పుచ్చుకోటానికి ఒప్పుకోండని అంటున్నాను కాదు అంటారా, జీతములో voluntary cut 10% కో 20% కో ఒప్పుకోమని కోరుతున్నాను. తరువాత మంత్రుల పర్యటనలు చూస్తే చాలా విచిత్రముగ ఉంటున్నవి. వీరందరు ఒక్కొక్కప్పుడు ఒక్కసారిగా గుంటూరులో కనబడుతూంటారు. సరే, వీరు అందరుఒకే చోటులో ఉన్నప్పుడు, వాళ్ళ క్రింద ఆఫీసర్లు అందరు వారు వెళ్ళిపోయేదాకా వారిచుట్టూ తిరుగుతూఉంటారు. మేము ఆఫీసులకు వెళ్ళితే అక్కడ ఒక్కరుకూడ కనబడరు. అలాంటప్పుడు administration ఏమను తుంది? అలాంటి సమయములో administration అంతా విడిచిపెట్టి మంత్రుల చుట్టూతిరుగుతూ ఉంశే, administration paralyse కాక ఏమవుతుంది? అందువల్ల మంత్రులందరు ఒకే సమయములో ఒకే చోట పర్యటించడముకంశే, జిల్లాలను కొన్ని భాగములుగ విభజించి, పర్యటన చేయటానికి ప్రారంభించితే మన్నారు. Administration dislocate కాకుండాపోతుంది. ఆయా సమయములలో వారు ఆఫీసులలోచేయవలసినవన్నీఅంతా కమిటీలకు పెట్టినేని, అంతా pending గా పెట్టడము పబుబుగాలేదు. అది సరైన పద్ధతి కాదంటున్నాను. ఈ విధముగ విభజించుకుని ఒక్కొక్కరు ఒక్కొక్కచోటుకు పర్యటనకు పోరాదా అని అడిగాము. ఆవిధముగ త్వరలో యిక మంత్రులంతా ఆయినా చేస్తే బాగా ఉంటుంది. ఈ విధానములో మార్పు వెంటనే చేయాలని అంటున్నాను.

ఇక రాష్ట్రపరిపాలన ఎట్లా జరుగుతున్నదని ఆలోచిస్తే, దీనిలో అనేక శాఖలు ఉంటున్నవి. ఇన్ని శాఖలు ఎందుకో బోధపడడములేదు. ఇవి అన్నీ ఒకచానిలో ఒకటి merge చేస్తే మంచిదని అనిపిస్తుంది. Administration కూడ చురుకుగా సాగే అవకాశము ఉన్నది. ఈ దినమునచూస్తే మూడు కమిటీలను ప్రభుత్వము ఏర్పాటుచేసింది. ఈ మూడింటికీకూడ మన బ్రహ్మానంద రెడ్డిగారే అధ్యక్షులుగా ఉండేటట్లు ఏర్పాటుచేశారు. ఇందులో ఒక కమిటీకి పేరు Axe-Committee అన్నారు. రెండవది ఉద్యోగస్థులజీతాలు తగ్గించేది ఎట్లాగు అని ఆలోచిస్తుంది. ఇక మూడవది అసెంబ్లీ మెంబర్లకు జీతాలు పెంచేది ఎట్లాగు అనేది ఆలోచిస్తుందట. ప్రభుత్వానికి అధికారము ఉన్నదిగనుక అసెంబ్లీ మెంబర్లకు జీతాలు పెంచటానికి ప్రభుత్వము చూస్తున్నది. అయితే Economy Committee వేశారెందుకు? ప్రభుత్వము యొక్క ఖర్చు తగ్గించాలని Economy Committee ని వేశామని ఒకవైపున చెబుతూ, మరొక వైపున ఎసెంబ్లీసభ్యుల జీతాలు పెంచుతామనిచెబితే అర్థమేమిటి? అయితే economy observe చేయ నక్కరలేదంటారా? ఒక్కొక్కప్పుడు ఖర్చు తగ్గించటానికి economy observe చేయవలసిందే అంటారు. నిజమే. Observe చేయవలసిందే. Economy, efficiency రెండుకూడ కావలసిందే. ఇవి రెండు సమానముగ నడిచినప్పుడే Administration బాగా నడుస్తుంది కాని, ఒక్క economy మాత్రమే observe చేస్తే చాలదు. Economy observe చేయండి అనేఅంటే, క్రిందఉన్న చిన్నతరగతి గుమాస్తాలను, జవానులను తగ్గిస్తామని అంటారు. ఎంతో అనవసరపుఖర్చు అవుతున్న Revenue Board ను తీసివేయమనిఅంటే, అది అట్లాగే ఉండాలని అంటారు. అది ఉంచడము అనవసరము. దీనిని ముందు తీసివేయండి. ఇప్పటి కిప్పుడే తీసివేయటానికి వీలులేదంటారా. కనీసం మెంబర్లను ఎక్కువగ చేశకండి. Economy Committee పేరుతో Secretariat లో ఉన్న sections ను కొన్ని తీసివేశారు. కమిటీలో పెద్ద మెంబర్లు తక్కువగ ఉన్నారు. గనుక అంకోకరిని వేయడమనేది చాలాకష్టమైన పనిగామారి ఉన్నది. ఈవిధముగ మెంబర్లను పెంచుతూపోతే, ఇది economy క్రిందికిరాదు. Top load ను పెంచడమే అవుతున్నది. మంత్రులు తమజీతాలు తగ్గించుకోకపోగా, శాసన సభ్యుల జీతాలు పెంచుతామనిఅంటే, ఇక economy అనేది ఎక్కడ ఉన్నదిది? ఈ విధముగ జీతాలు M. L. A. లకు పెంచితే వారికి ప్రజలలో ఉన్న కొద్ది గౌరవము పోగొట్టుకోటానికి మార్గమని మాత్రము గుర్తించరు. మంత్రుల జీతాలు తగ్గించుకోమని శాసనసభ్యులు కోరుతున్నప్పుడు, వీరిజీతాలు పెంచితే, ప్రజా సమస్యలను తగ్గించుకోవలసి ఉండగరు. అదిగాక మీరు పెరిగాముకదా,

మేము ఎందుకు తగ్గించుకోవాలి అని చెప్పవచ్చునని అట్లా చెప్పటానికి వీలుగా మంత్రులు యీ ఎత్తుఎత్తినారని అనుకోటానికి అవకాశము ఉన్నది. అమెరికాలో మెంబర్లజీతాలు పెంచటానికి ఆలోచన జరిగినప్పుడు, క్రింది ఉద్యోగస్థులు "మాకు ఈ జీతాలు చాలు, మేము హాయిగా బ్రతకగలుగుతున్నాము" అని చెప్పినప్పుడే, అలా చేశారు. అందువల్ల ఇక్కడ క్రింది ఉద్యోగస్తులు, చిన్న చిన్న జీతాలవారు మా జీతాలు మాకు చాలు అని చెప్పేటంత వరకు M. L. A. లకు జీతాలు పెంచవద్దు, అది న్యాయముకాదు అని నా అభిప్రాయము. ముందు మంత్రుల జీతాలు తగ్గించుకొండి. Economy Committee ని వేసిన ఉద్దేశముకూడ ప్రభుత్వములో ఎక్కడెక్కడ wastage ఉన్నదో అది తగ్గించటానికే వేశారు కాని, Economy Committee పేరుతో నిబ్బందిని తగ్గించటానికి కాదు. ఈ రోజున administration ఎట్లా నడుస్తున్నది? ప్రభుత్వోద్యోగస్థులలో అందులో ముఖ్యంగా provincial officers లో చాలామంది Integrity ఉన్నవారు ఉన్నారు. లేకపోలేదు. Integrity ఎప్పుడైతే ఉన్నదో, అప్పుడే న్యాయపరిపాలన కనబడుతుంది. ప్రజలలో ఎవరికైనా ఇష్టము కాకపోతే, వారికి తగినట్లు వ్యవహరించకపోతే, వారి influence తో టి ఆ ఆఫీసరును అక్కడ ఉండనివ్వకుండా transfer చేయిస్తున్నారు. Transfer చేయడం, loopline లో వేయడమే, అది జరుగుతున్నది. ప్రభుత్వములో influence ఉన్న వారి ఇష్టప్రకారముగా గాని, వారికి అనుకూలంగాగాని కలెక్టరు వడుచుకోకపోతే, ఇక ఆ కలెక్టరును ఆ జిల్లానుంచి transfer చేయడమే జరుగుతున్నది. ఈ విధముగ చేయడమువల్ల Provincial Officers కు administration లో interest పోతున్నది. దీనివల్ల administration దెబ్బతింటున్నది. వీరితోబాటు Provincial Officers ను కూడ transfer చేయడమువల్ల administration సరిగా నడవడములేదు. కాబట్టి local గా ఎవరికి ఎలాంటి influence ఉన్నను, ఎవరికి ఎలాంటి వత్తిడి తగిలినా, ఆఫీసర్లు integrity తో పనిచేసేవారిని ఆయా చోట్లనుంచి, తప్పుంటే తప్ప transfer చేయకూడదు. జిల్లాలో administration సరిగా నడవకపోవటానికి కారణము మరొకటి కనబడుతున్నది. గ్రామాలలో ఏ బావి త్రవ్వించాలన్నా, ఏ చెఱువుకు నీరు వదలవలసివున్నా, ఏ కాలవనుంచి నీరు ఉపయోగించుకోవాలన్నా, ఒక Co-operative Society register చేయాలన్నా ఇలాంటి చిన్న చిన్న విషయములలో కూడ ఆర్డర్లు యిక్కడ [illegible] Cabinet level లో ప్లాను అయి రావలసిన [illegible] మేము అడిగితే, "మన్మోహన్ నమిశేరు [illegible] నివేదిక" వాటి [illegible]

ఈ విషయంలో మేము ఏలాంటి ఔక్యము కలిగించుకోటానికి వీలులేదు" అని జవాబు చెబుతారు. ఇక్కడ Secretariat లో చూద్దామా Secretaries, Dy. Secretaries, Assistant Secretaries, ఈ విధముగ వారికి యిష్టము వచ్చినంతమందిని తమ పని తగ్గించుకోటానికి వేసుకున్నారు. ఇంతమందిని వేస్తే, ఇక economy అంటే అర్థమేమిటో బోధపడడము లేదు. ఎక్కడ చూచినా overburdened charges, top-heavy expenditure, అనవసరపు wastage కనబడుతున్నది. ఈ excess expenditure తగ్గించడము మంచిది.

తరువాత Planning విషయము తీసుకుంటే ఇది ఒక programme ప్రకారము జరిపించాలి. Development ను గురించి ప్లాను ఉన్నదికాని దీనిని practical గా వర్కు చేయటానికి లేదు. Departments మధ్య co-ordination అనేది ఏవిధముగను కన్పించదు. దీనివల్ల plan కార్యక్రమములు అలస్యముగ జరుగుతున్నవి. కార్యక్రమములు జరిపించటానికి ఉత్తరువులు ఆలస్యముగ వస్తున్నాయి. సంవత్సరము అంతా పూర్తి అయిపోయి చివరికి ఏ ఫిబ్రవరి నెల ఆఖరునో, మార్చి నెలలోనో ఆరంభము చేయడము మొదలుపెట్టుతారు. మార్చి నెల పూర్తి అయ్యేలోగా యీ పనులు పూర్తి చేయాలంటారు. అందువల్ల త్వర త్వరగ పనులు పూర్తిచేయటానికి ప్రయత్నించడము జరుగుతున్నది. Local Development Works ఈరోజున కూడ ఆచ్చారు. మనము ఇప్పుడు మార్చి నెల ఆరంభములో ఉన్నాము ఇప్పుడు చేయడము మొదలుపెట్టితే, యీ పనులు ఎప్పటికి పూర్తి కాగలవు? ఇచ్చినందుకు నేను విచారించడములేదు. ఇవ్వవద్దని చెప్పనుకాని ఆ ఇచ్చేటప్పుడు కూడ ఒక planned programme ప్రకారము ఇవ్వాలంటాను. వాటికి ఇచ్చేటప్పుడు Administrative Sanction తోటి ఇవ్వటము మంచిది. Administrative Sanction తీసుకొని పనులు పూర్తిచేయడానికి బల్లో బాధ్యమవుతుంది అన్నీకూడ టకటకా చేయించడంవల్ల, ఇవ్వకూడదు! అవిధముగ చేసినప్పుడే అవి పూర్తి చేయటానికి వీలు అవుతుంది. ఆవిధముగ జరిపించకపోతేమాత్రము planning జయప్రదముగ సాగించటానికి వీలుకాదు. క్రమపద్ధతితో జరిపించబోతే రాష్ట్రములో ప్లాను కార్యక్రమము దెబ్బతిన్నట్లే. రాష్ట్రములో ప్లాను దెబ్బతింటే, మన ఇండియాదేశము మొత్తము అంతటిలో ఈ ప్లానులు దెబ్బతిన్నట్లే. ఇండియా దేశములో plan దెబ్బతిన్నదని ఇతరదేశాలలో అంటే వాళ్ళు వెక్కిరిస్తారు కాబట్టి planning programme లో [illegible] రాకుండా [illegible] Provincial Secretariat లో [illegible] మనమందరూ కూ[illegible]

చెయ్యరా అని మెడమీద కూర్చుని చేయించడము జరుగుతున్నది. ఇలాంటి పద్ధతి సరైనదికాదని చెప్పవలసివస్తున్నది. కాబట్టి ఈ planning విషయములో ప్రభుత్వము ఒక policy పెట్టుకుని, దాని ప్రకారము పనులు జరిపించకపోతే planning తప్పక దెబ్బతింటుందని హెచ్చరికచేస్తున్నాను.

తరువాత ఉద్యోగస్థుల ప్రమోషన్సు విషయముచూస్తే క్రిందివానిని పైకి వేయడం, సీనియర్‌గా ఉన్నవాడిని జూనియర్‌గా చేయడము జరుగుతున్నది. ఈ విషయము బైటికి రాకుండా cabinet level లో దానికి సంబంధించిన files మంత్రులే స్వయంగా సంతకాలు చేశామంటుంటే ఎట్లా? విషయము బైటికిరాకుండా చేస్తున్నారు. ఇది న్యాయమైన పద్ధతికాదు. ఈ విధముగ చేస్తూంటే ఇక administration సరిగా జరగాలంటే ఎట్లా జరుగుతుంది? ఈ విధానమువల్ల seniors కు పనిలో interest లేకుండా చేస్తున్నట్లేనని చెప్పాలి. ఇలాంటిపద్ధతి అవలంబించవద్దని అంటున్నాను. Administrationలో efficiency కావాలని కోరుకుంటున్నాము. ప్రభుత్వోద్యోగస్థులలో integrity expect చేస్తున్నాము. మన ఆంధ్రప్రదేశ్ స్టేటు ముందుకు రావాలంటే, మనది efficient state అనిపించుకోదలిస్తే, ఉన్నతస్థాయికి పోవాలంటే యిలాంటి అవకతవకవిధానము మార్చుకోటానికి ప్రయత్నించాలని అంటున్నాను.

తరువాత ప్రభుత్వం State Aid to Industries అనేదాని క్రింద ఇచ్చిన ఋణములు ఎలాంటివో మనవిచేస్తాను. ఇంతవరకు ప్రభుత్వము ఇచ్చిన ఋణములను గురించి ఆలోచిస్తే ఒక్కొక్కప్పుడు ఆశ్చర్యము వేస్తుంది. ఇచ్చినవి పేటికంటే, పిండిమరలు పెట్టుకోటానికి, Printing press పెట్టుకోటానికి- ఇలాంటి చిన్నచిన్నవాటికి ఋణములు ఇచ్చారు. పోనీ ఇచ్చినవి అయినా తిరిగి వసూలు చేస్తున్నారాంటే, అదికూడ కన్పించదు. ముఖమాటము ఉన్నచోట వసూలు చేయకుండా వదలివేస్తున్నారు. తక్కినవారివద్దనుంచి వసూలు చేస్తున్నారు. ఇదికూడ Land Revenue recoveries పద్ధతిప్రకారము వసూలు చేస్తున్నారు. అదికూడ సంతోషమే. అంతవరకైనా వసూలు చేస్తున్నారు. ఈ వసూళ్ళు జిల్లాలలో కలెక్టర్లకు తహశీలుదార్లకు విడిచిపెట్టారు. వాళ్ళు పట్టుగా వసూలుచేస్తూ ముఖమాటము ఉన్నచోట, ప్రభుత్వములో influence ఉన్నవారిమీదకు పోవడము లేదు. తక్కినవారిని పట్టుకొని వసూలుచేస్తున్నారు. కాడేపల్లిగూడెం తాలూకాను ఉదాహరణగా తీసుకుని చెబుతున్నాను. అక్కడ 15 వేలు, 20 వేలు, 30 వేలు, ఈ విధముగ ఒక [illegible] misappropriate చేస్తే, వారిమీద [illegible] పట్టలేదు. [illegible] చేయలేదు. [illegible] కూడా ఇలాంటి

అడిగాను. "గవర్నమెంటునుంచి కొలిగ్రాము వచ్చింది. అందువల్ల మేము ఏమీ చేయలేకపోయినాము" అన్నారు. కాబట్టి దీనినిబట్టిచూస్తే, మొఖమాటము ఉన్నచోట వదిలివేయడము, లేనిచోట వత్తిడిచేసి వసూలుచేయడము జరుగు తున్నది. ఇది సరైన విధానమేనని అంటారా? ఇలాంటి పద్ధతిని రూపుమాపక పోతే మాత్రం ఉపయోగము లేదు. ప్రభుత్వానికి రావలసిన సొమ్ము వసూలు చేయకపోతే, ప్రభుత్వము ఎట్లానడుస్తుంది? ప్రభుత్వపరిపాలన యింకా ఎక్కువ కట్టుదిట్టములతో పగడ్బందిగా సాగించవలెనని మనము అందరము వాంఛిస్తు న్నాము. ప్రభుత్వానికి రావలసిన సొమ్మునంతా మొఖమాటములేకుండా వసూలు చేయాలంటున్నాను.

తరువాత జిల్లాలలో మునిసిపల్ పరిపాలనగురించి చెబుతాను. మనము decentralization కావాలని కోరుతూ ఉన్నాము. మునిసిపాలిటీలలో కాంగ్రెసు ప్రభుత్వానికి సంబంధించిన మనిషి election లో గెలిచివచ్చి కూర్చుంటే, no-confidence motion వస్తే, అది గెలిస్తే తన్ను దింపుతా రేమోనని భయపడుతున్నాము. ప్రమాదకరమైనప్పుడు దానిని supersede చేయించుకుంటాడు. అలాంటి అగౌరవము పడకుండా తప్పించుకోటానికి ప్రయత్నిస్తాడు. ఇలాంటిదే విశాఖపట్టణము మునిసిపాలిటీ విషయములో జరిగింది. ఆ మునిసిపాలిటీకి శ్రీ భానోజీరావుగారు ఛైర్మనుగా ఉన్నారు ఆయనమీద no-confidence motion వచ్చేటప్పటికి, దానిని supersede చేయించుకున్నాడు. పైగా తనే supersede చేయించినట్లుగా papers లో వేయించుకున్నాడు. Indian Express paper చూడండి. భానోజీరావుగారే ఆమునిసిపాలిటీని supersede చేయించినట్లుగా ఆ పేపరులో వ్రాయబడింది [illegible] అబద్ధమో తెలుస్తుంది. దీనినిబట్టి ఏమని మనము అర్థముచేసుకోవాలి ఆయన ధైర్యవంతుడుగాఉండే ఆర్హతలేనివాడు గనుక, no-confidence motio వచ్చింది. అది చూచి, నిర్ణయించుకుని, తన position తారుమారు కాకుండ చూచుకున్నాడు. "మీరలవస్తే నేనేమి తప్పుకుండా ఓడిపోతాను, unsea అవుతాను" అని భయపడి "ఓ మంత్రివర్యులారా! మీరు నన్ను రక్షించండి అని కోరాడు గనుక ఈ బాధ అంతా ఎందుకు? ఈలాంటి అగౌరవమ నుంచి తప్పించటానికిగాను దానిని గవర్నమెంటు administration కి ఉంచుకోవచ్చునని, supersede చేస్తే సరిపోతుంది అని అనిపించారు. ఇటీవల పెద్ద మునిసిపాలిటీల విషయము అటూ ఉంచండి. ఇక [illegible] మా జిల్లాలోని మాచర్ల పంచాయతీబోర్డు విషయం [illegible] వాని [illegible] పార్టీవారి మనిషి ప్రెసిడెంటుగా ఉండకపోవడంవల్ల [illegible] చూడు [illegible] చేసుకోవాలో చూడు [illegible] తరువాతనో [illegible]

తిరుపతి మునిసిపాలిటీ విషయములో ఏమిజరిగిందో చూడండి. ఇంకా ఇలాంటివి అనేకము ఉన్నవి. వాటి అన్నింటినిగురించి చెప్పాలంటే సైము చాలదు.

తరువాత జిల్లాబోర్డుల పరిపాలన విషయముచూస్తే, అక్కడ ఉన్నదంతా centralization యే. జిల్లాబోర్డుల పరిపాలనంతా ప్రభుత్వము తన చేతిలో పెట్టుకుని అక్కడ elected representatives ను లేకుండా చేశారు. Elected representatives లేరు. అడిగితే జవాబు చెప్పేవారు లేరు. కలెక్టరును ఆ పని చూడమన్నారు. ఆయనకు సైము చాలదని, ఆయనకు P. A. ను ఒకరిని ఇచ్చారు. That P. A. is all powerful ఆయనను ఏదైన విషయమునుగురించి అడిగితే, "నేనేమి చేయనండి? మాకు ఎన్నో పనులు ఉన్నవి, ఏదో చేసుకుంటాము, మా పని మమ్ములను చేసుకోనివ్వండి, సైనుంచి ఆర్డరు వస్తూఉంటుంది, ఆ ప్రకారము చేస్తూ ఉంటాము, అంతకంటే నేనేమి చేయలేను" అంటారు. Appropriation of accounts లో ఏదైనా తప్పుఉన్నదని చెప్పినప్పటికిని, వినేదిక్కు లేకుండా పోతున్నది. ఈ బోర్డు పరిపాలనను decentralize చేస్తామంటున్నారు. ఏదో బిల్లు వస్తున్నదని చెబుతున్నారు. సంతోషమే, రావలసిందే. కాని అది ఏవిధముగ వస్తున్నదంటే, అందులో కలెక్టరును ప్రెసిడెంటుగా చేస్తారట. కాని నేను ఒక్క సలహా యివ్వదలచాము. ఆ ప్రకారము చేసేబదులు కలెక్టరును Secretary పదవిలో Executive Officer గా ఉంచి, ప్రెసిడెంటును elected representative గా తెచ్చి, తక్కిన District Officers ను అందరినీ subordinates గా ఉంచి పని చేయించేపద్ధతిలో బిల్లును తేవాలంటున్నాను. Adult franchise ద్వారా ప్రెసిడెంటును, members ను అందరినీ ఎన్నుకొని ఒక council గా form చేయాలి. దానికి కలెక్టరును Secretary పదవిలో Executive Officer గా ఉంచాలి. తక్కిన District Officers ను subordinates గా చేయాలి. ఆ విధముగ జరిపితే, అప్పుడు సరియైన democratic విధానములో పని జరుపుతున్నారని చెప్పవచ్చు. అదే నిజమైన decentralization అని చెప్పవచ్చు. ఆ విధముగ జరిగిన రోజునాడే జిల్లాబోర్డుల పరిపాలనలో అతిశయించిన కేంద్రీకరణ పోయి వికేంద్రీకరణ అయినట్లు చెప్పగలుగుతాము.

తరువాత Financial Directorate ఉన్నట్టి తెచ్చి చెప్పాలి. మంచిదే, దీనివలన Revenue Administration కింద ఉన్న treasuries ను తీసివేసి Financial Directorate క్రిందకు తెచ్చారు. కాని ఇప్పుడు [illegible] ఉన్నట్టుంది, అందులో ఇదివరకునుండి [illegible] promo-

కుండా, ఇదివరకు ఎప్పుడో Auditor General Office లో retire అయిన వారి నందరినీ తెచ్చి ఇందులోకి వరసగా చేర్చుతున్నారు. అందువల్ల జరిగే నష్టమేమిటంటే— ఆఫీసులోనివారికి encouragement లేకపోవడమువల్ల interest లేకుండా పోతున్నది. పైగా, వారందరు వచ్చి వీరిమీద పెత్తనం చలాయించడము, boss over చేయడము జరుగుతున్నది. అలాంటప్పుడు పని ఎట్లా నడుస్తుంది? ఆ వచ్చినవారికి యీ administration తో ఎలాంటి సంబంధము లేదు. అందువల్ల చిక్కులు వస్తున్నవి. ఇది అంతా అటుంచి ముందు ఈ బడ్జటును తయారుచేసే విధానము మార్చాలంటున్నాను. British వారి imperialistic విధానముతో తయారుచేసిన budget ఏవిధముగ ఉన్నదో, అదేప్రకారము ఈ బడ్జటును తయారుచేసి మా చేతి కిస్తున్నారు. మొన్నటి దినమున నలసింహాచార్యులుగారు budget పుస్తకము తెచ్చి యిది ఏమిటండి? అర్థము కాలేదన్నారు. ఇది British వారి imperialistic విధానములో తయారుచేసిన బడ్జటు మాదిరి బడ్జటు అని చెప్పాము. జనము పెరిగితే, దానినిబట్టి tax పెరగజాబ్దు. సన్ను పెరిగితే [illegible] యీ సంవత్సరము పేరిన అంకెలకును బోల్చిచూశాను. ఈ సంవత్సరము taxation ద్వారా వచ్చిన ఆదాయము పెరిగినట్లు కనబడుతున్నది. నిజానికి ఈ అంకెలలో పొరబాట్లు ఏమైనా ఉన్నవా అనిపిస్తుంది. ఈ అంకెలు చూస్తే క్రిందటి సంవత్సరపు అంకెలు యీ సంవత్సరము ఎక్కించడమో తగ్గించడమో కనబడుతుంది. మొన్నటి దినము Budget Memorandum మా చేతి కిచ్చారు. డిపార్టుమెంట్లనుంచి యింకా figures రానందువల్ల అంచనా figures ను వేసి print చేశామని అందులో వ్రాయబడి యున్నది. అట్లాంటి యీ అంచనా అంకెలు ఎక్కడినుంచి తెచ్చివేశారు? వీనివల్ల ఏమి ప్రయోజనం పొందుకోవాలి? అసలు నిజమైన financial position ఏమిటి? ways and means position [illegible] figures ప్రకారము [illegible] వసూలు కావలసిన పైమ్ము అంచనాయే అయి, ఆప్రకారము ప్రభుత్వము నడుస్తున్నదా? అని అడుగుతున్నాను. ఒక్కొక్కప్పుడు ముందు సంవత్సరానికి కూడ యివే అంకెలు వస్తూ ఉంటాయి. ఈ విధముగ చేయడమువల్ల బడ్జటు అంతా తికమకలతో తయారుచేస్తున్నట్లుగా ఉండడానికి కారణము కనబడుతున్నది. కాబట్టి ఇక ముందునుంచి అయినా ఇదివరకు ఉన్న పాతకాలపు బడ్జటువిధానాన్ని మార్చి వేసి Democratic Socialistic విధానములో మీ బడ్జటును తయారుచేయాలని, ఆవిధముగ తయారుచే

చేయకపోతే మాత్రము ప్రభుత్వము యొక్క actual financial position ఏమిటో తెలియదు కాబట్టి నూతన పద్ధతిలో బడ్జటును రయూగుచేయించమని ప్రభుత్వాన్ని కోరుతూ, అధ్యక్షులవారికి నా ధన్యవాదములు సమర్పిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

*Sri P. Anthony Reddy (Anantapur) :* Mr. Speaker, Sir, various views have been expressed about the working of the Heads of Departments and about the work of the Ministers also. Some have been criticizing them down-right, others have been praising them. But, unfortunately as the proverb goes, "the devil must be given his due"; even our opposition members ought to have mentioned at least a few of the salient points of the achievements made by the Ministry as well as the Heads of Departments. As every one of us knows, our State has been progressing, progressing from the time we got independence and year after year we have been progressing more than the previous year. I don't think this is the time for us to enumerate the various things that the Government have done. We have got more irrigation schemes executed and a number of them are being executed now, and so many other schemes have been planned. There are also power schemes. A number of power schemes have been executed, some are being executed and some are being planned. And in the field of education, there has been vast improvement, but I reserve my statistical figures for the Education Demand. Therefore, just to criticize down-right that things are bad, I think, is not quite proper. But, still I feel that this is not the time for us to be self-satisfied. Our country had been neglected for years, rather for centuries together and within the short period of 10 or 12 years it would not be possible for any Government to improve and show real progress. What we have done is but just a fraction of what we ought to have done. Therefore, though we are feeling that we have done much, still it is not time to be quiet and be self-satisfied. Of course, there are lot of difficulties, which if only they are improved, our progress would probably be much better. Some of our friends have been criticising that the Ministers are touring too much, but I feel that the Ministers' tours are necessary. Only the approach of these tours should be different. Now, what happens? the Minister comes to a District and

usually all the District officials are after him. The Ministers should come to the Districts, not to gather opinion from the officials, but rather to get opinion from the public. They should not be satisfied by being in the Headquarters alone and getting some addresses and so on ; rather, they should make surprise visits to offices and find out if the work is being done properly. They should make surprise visits to villages and see if the planning work is being done properly. They should go about mixing with people and gather real information about the working of the administration. If this is done, Sir, I am sure, the Ministers' tours will be absolutely necessary and will be really beneficial to the progress of the country.

In our real progress, Sir, there are two stumbling-blocks. One is the administrative set-up we have and the other is the red-tapism we have in our administration. These two things are the relics of the British imperialism which are rather retarding our progress. Though our officials - most of them - have of late changed their views and feel that power is given to them just to serve the people, still a good number of them think that they are the agents of the British imperialists rather than the agents of the Government. They show their power on the poor people. There is great need among our officers to change their outlook. During the British regime, our officers were, as it were, the bosses of the people; they were the rulers of the people; they were, as it were, the agents of the British imperialism, but after independence, things have changed. Our officers should realise that now they are not the masters but are the servants of the people and that power is given to them not to rule over the people but to serve the people. We have a number of officers of this type, but unfortunately the per centage of these officers is not much. So, we want that our officers should change their outlook and realise that they are the servants of the people and that power is given to them to serve the people and to work for the progress of the country.

The second great stumbling block for our progress is red-tapism. That every one of us knows. The British instituted this type of administrative procedure only to retard work and naturally they needed it! But now,

we want our work to proceed quickly and things must be done immediately. For instance, if a paper is to be sent to the Secretary, it must go through the Deputy Secretary, Assistant Secretary, Superintendent, U D.C. and lastly L.D.C. Again, it must go back from the Secretary, in the same manner. That means, the same paper has been handled by half-a-dozen people in one office and then from the Secretariat the paper probably goes to the Revenue Board where it undergoes the same procedure; it then goes to the Collectorate where also it undargoes the same procedure; then to the R.D.C; the Tahsildar; and lastly to the village. Thus you see the amount of waste of energy of all these people for doing the same work and the amount of time that is lost. There is great need to change this red-tapism. Last year, when I raised the same point, our Chief Minister promised to see whether something could be done in this connection but I still feel it is only a promise. At least this year, I am sure, he will see that these things are rectified to a great extent.

There is another anomaly in our administrative procedure. For instance, if the Director of Medical Services, an expert man with ripe experience, sends a proposal to the Government, it goes to the Secretary, but the Secretary does not deal with this paper; he passes it on to Assistant Secretary, then Superintendent then U.D.C. and lastly L.D.C. What is the status and experience of a D.M.S. and a L.D.C? The latter is just a fresh graduate from the college without any experience and he has to study the proposal of the D.M.S. and then pass remarks! I think this is something disgusting. This system ought to be immediately stopped. This can be done only be one method, namely, the D.M.S. rather every Head of the Department, should be given the status of at least Joint Secretary at the Secretariat level. Then, the Secretary can discuss this matter with the D.M.S. and if there are some minor things, they can be rectified later on. It is here where there is the greatest need for reform. These three things are retarding our progress; they are wasting the energy of the staff and, at the same time, delaying papers. If this is rectified, I am sure, our progress will be much better than what it is and there is no doubt that we can enhance our progress.

I now wish to make some reference about the Planning Department. The Planning Department was started by the National Government after the British left our country. Even in this department, red-tapism and defective administration have entered into. I feel that in the Planning Department greatest emphasis is paid for employment work rather than for doing work in the villages. A number of our Planning officials still feel that they are the bosses of the people. In Planning Department, Sir, I personally feel that it will be much better to take direct recruits rather than taking people from the Revenue Department or any other department. The latter are accustomed to one type of work and they have got certain outlook which they are not able to change once they enter the Planning Department. If I remember correct, in the N.E.S. Blocks, there are at least 8 officers and I feel these officers have very little to do except probably to cook up bogus statistics. My own experience, Sir, is that the planning statistics are at least 80% bogus and everybody feels satisfied after seeing these bogus statistics. This ought to be changed. Mere paper records will not improve the country. What we want is actual work done on the spot and in the villages. So, this preparation of statistics should be strictly controlled.

Sir, I thank you for giving me these few minutes and I only pray that as my special subject has always been education you will be pleased to give me at least 20 minutes while discussing Education Demand. May God bless you, Sir.

## BUSINESS OF THE HOUSE

*Mr. Speaker :* Now, I have to make an announcement. There is a letter from 3 members which reads :

"We the under signed members have resigned from the Socialist party and joined the Congress party. We therefore request you to provide us seats in the Congress Benches :

G. Ganga Reddi
K. Muthiam Reddi
K. Rajaiah Reddi

(APPLAUSE FROM CONGRESS BENCHES)

శ్రీ జి. గంగారెడ్డి : శ్రీ ముత్యంరెడ్డి, శ్రీ రాజమల్లుగారలు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలోకి వచ్చారు. ఇది సరేనా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : అవునండి.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి (భోన్‌గిర్) : మాకు ఆశ్చర్యం కలగడానికి, ఇది క్రొత్తవిషయం ఏమీకాదు.

మిస్టర్ స్పీకర్ : ఆశ్చర్యమని ఎవరు అంటున్నారు?

## BUDJET FOR 1959 - 60
## VOTING OF DEMANDS FOR GRANTS
### *DEMAND No. X- Heads of State, Ministers and Headquarters Staff.*

*శ్రీ కె. పున్నయ్య (చీపురుపల్లి - రిజర్వుడ్) : అధ్యక్షా! ఇటీవల జరిగిన చర్చల ఫలితంగా పునాది సిద్ధమైన కొన్ని సమస్యలు ఉత్పన్నం అవడం చాలా సమంజసంగానూ, సంతోషంగానూ ఉన్నది. ప్రతిపక్షం యొక్క సహకారాన్ని గూర్చి ముఖ్యమంత్రిగారు ప్రస్తావించడం నాకు నిజంగా సంతోషంగాఉంది. ఇప్పుడు మనం దేశ పునర్నిర్మాణ కార్యక్రమంలో నిమగ్నులమై ఉన్నాము. కాబట్టి ప్రభుత్వపక్షం ఈ సహకారం విషయంలో ఎక్కువ శ్రద్ధతీసుకోవడం అవసరం.

కొన్ని fundamental తేడాలు ఉంటే ఉండవచ్చు. కాని కనీసపు అగ్రిమెంట్‌మీద, అందరికి సంబంధించిన విషయాలలో, సహకారం తీసుకొనుటకు, అభిప్రాయ భేదాలకు తావులేదని అందులో చిక్కులు ఏమీ ఉండవని నాభావము. Taxation measures ను తీసుకొనే సందర్భంలో, ప్రభుత్వ, ప్రతిపక్షాలమధ్య అభిప్రాయభేదాలు ఉండవలసిన పనిలేదు. అలాగే విద్యా సంబంధమైన విషయాలలోను, ఎకనమిక్ అండ్ సోషల్ వ్యవహారాలలోను, ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలలోను అభిప్రాయభేదాలు లేకుండా, ఒక common agreed plan ప్రకారం రెండుపక్షాలు పనిచేయవచ్చును. ఈవిషయాలలో పెద్దగా చిక్కులేదు. అభిప్రాయభేదాలు ఉండవలసిన పనిలేదుకూడ. ఈవిషయాలలో ప్రభుత్వపక్షమే ఒక common agreement ను రావలసిన అవసరంఉన్నది. సిద్ధాంతభేదాలు ఉన్నాయి. ప్రభుత్వం, ప్రతిపక్షాలకు పెద్ద తేడాలులేని సమస్యలు చాలాఉన్నాయి. సోషలిస్టు సమాజ స్థాపన ప్రభుత్వ సిద్ధాంతమైతే, అదే ఈరోజున ప్రతిపక్షంగాని కనీసమున్నది. అలాగే తీసుకోవలసిన చర్యలు ఏమిటి అనేవి ప్రభుత్వపక్షంఅంటే, దానిని ప్రతిపక్షాలు

కూడ హర్షిస్తున్నాయి. ఆవిధముగానే కౌలుదార్లకు రక్షణ కల్గించాలని ఉభయులు కోరుతున్నారు. ఇండస్ట్రియల్ రైజేషన్, లేబరు పాలసీలలో ఉభయుల ఆదర్శాలమధ్య చెప్పుకోతగ్గంత తేడాలేదు. Social Welfare, pay scales, నిరుద్యోగనివారణ మొదలైన సమస్యల పరిష్కారంలో కూడ ప్రభుత్వ ప్రతిపక్షాలమధ్య, సామరస్యం ఎక్కువగా కనపడుతున్నది. అందుచేత అటువంటి బ్రాడర్ సమస్యలపై, సిద్ధాంతరీత్యా అభిప్రాయభేదాలులేవు కనుక, ఆసమస్యల పరిష్కారానికి, ప్రతిపక్షములవారి దృక్పథాన్ని అనుసరించి ఒక common agreed plan ను తయారుచేయడం ప్రభుత్వంయొక్క కర్తవ్యం. అలా చేసినట్లయితే ఉద్రేకాలకు తావులేకుండా, రైనందిన కార్యక్రమ నిర్వహణకు ఎంతో వీలుగా ఉంటుంది. ప్రధానమైనటువంటి, రాష్ట్ర శ్రేయస్సుకు సంబంధించినటువంటి కార్యక్రమ నిర్వహణలో ఏవిధమైన చిక్కులు కలుగకుండా చూచుటకు, ప్రభుత్వం ముందుకు రావాలని నాయొక్క అభిప్రాయం.

ఇక అడ్మినిస్ట్రేషన్‌లో చూచినట్లయితే రెడ్‌టేపిజం చాలా ఎక్కువగా ఉన్నట్లు అటువైపువారు, ఇటువైపు వారుకూడ పలుమార్లు, పలు సందర్భాలలో చెప్పడం జరిగినది. గత రెండు సంవత్సరాలుగా అందరు నొక్కివక్కాణిస్తున్నారు. దానితోపాటు నెపోటిజం, ఫేవరిటిజంకూడ ఎక్కువగానే ఉన్నాయి. వీటి పరిష్కారంలో ప్రభుత్వం విఫలతచెందినదని చెప్పక తప్పదు. ప్రతి చిన్నవిషయంలోను కూడ ఎంతో ఆలశ్యం జరుగుచున్నది. ఈసంగతులన్ని ప్రతి అసెంబ్లీ సమావేశాలలోను చెప్పడంజరుగుచున్నది. దీన్నిగురించి ఏమంత్రి కూడా పట్టించుకొనకపోవడం శోచనీయము. అసలు అడ్మినిస్ట్రేషన్‌లో జరుగుచున్న ఆలశ్యాలను ముందు పరిష్కరించినట్లయితే, దానికి సంబంధించిన రెడ్‌టేపిజం, నెపోటిజం, ఫేవరిటిజం మొదలైన వాటినన్నిటిని పరిష్కరించవచ్చు. ప్రతి ఆఫీసులోనూ ఒక paper ను dispose చేయడానికి కొంత time limit పెట్టండి. అలాఅవ్వకపోతేలో పల ఆ కాగితాన్ని dispose చేయడానికి ప్రయత్నం చేసేటట్లు చూడండి. ఒకవేళ కాకపోతే అప్పుడు కొంత వ్యవధి యివ్వండి. ఆ విధంగా చేసి, దరఖాస్తుపెట్టుకొన్నవారికి, ఏదో కొంతవ్యవధిలోపల జవాబు వస్తుందనే ధైర్యం కలుగజేయండి. అవసరం అయినట్లయితే కొంత stamp fee పెట్టి ఆయినా, delay కాకుండా చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ విధంగా delay కాకుండా చేసినట్లయితే రెడ్‌టేపిజం పోతుందని మనవిచేస్తున్నాను. ఇంజక్షన్ లేదు, మెడిసిన్ లేదని మంత్రులు చెబుతున్నారు. ఇందులో ఎక్కువ డబ్బు అవసరం లేదు. ఒక ప్రతినిధిగా, ఒక వ్యవహారాన్ని ప్రాసీజరు అనుసరించి, త్వరితంగా చేసినట్లయితే అది ఎంతమాత్రం ఇంటర్‌ఫియరు అవడం కాదు. అంటే ఆర్డర్సు వేయడం

చేయ లని చెప్పకుండా, విషయ న్ని proper procedure లో represent చేసి నప్పుడ ఇంటర్ ఫియర్ కారడంక్రింగకు రాదు. ఆర్బిట్రరీ procedure అవలంబించినట్లయితే, అది interfere అయినట్లు అవుతుంది. అటువంటివి చేయకూడదు. పై నుంచి మంత్రిగారియొక్క సహాయం తీసుకొని, వారి యొక్క influence ఉపయోగించుకొని చేసినట్లయితే, అది తప్పకుండా ఇంటర్ ఫియరెన్స్ క్రిందకు వస్తుంది అటువంటివి జరుగుతున్నవి. వాటిని తొలగించడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాము. అటువంటి నెపొటిజమ్, ఫేవరిటిజమ్ లొలగించినప్పుడే, లంచగొండితనం తగ్గుతుంది. ఆ విధంగా చేసి, మంచి ప్రభుత్వమని పేరుగాంచమని కోరుతున్నాను ఆ విధంగా చేసినట్లయితే మీ ప్రభుత్వాలు చిరస్థాయిగా ఉంటాయి ఆ విధంగా ఉండాలనే నా యొక్క అభిప్రాయమ్. ఆ విధంగా చేయకుండా ఉన్నట్లయితే అడ్మినిస్ట్రేషన్ లో morale పోతుంది. అడ్మినిస్ట్రేషన్ లో morale పోయినట్లయితే ప్రజలలో అసంతృప్తి పర్వడి ప్రజాస్వామ్య మునుగడకే భంగం వాటిల్లుతుందని మనవి చేస్తున్నాను ఈ విషయంలో ప్రభుత్వంవారు, శ్రద్ధవహించకపోయినట్లయితే చాల ప్రమ దం సంభవిస్తుందని మనవి చేస్తున్నాను అందుచేత common agreed programme ఒకటి తయారుచేసి, అందరినీ దానిక్రిందకు తీసుకొని రావలెనని మనవి చేస్తున్నాను. ఈ విషయం మంత్రివర్గం దృష్టిలో ఉంచుకోవలెనని కోరుతున్నాను.

గవర్నరుగారి పర్యటన గురించి కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను. గవర్నరుగారి పర్యటన చాలా అవసరం అని మనవి చేస్తున్నాను గవర్నరుగారు పర్యటన చేస్తున్నప్పుడు ప్రభుత్వ కార్యకలాపాలను, ముఖ్యంగా రాష్ట్రీ పునర్నిర్మాణ కార్యక్రమాలను విచారించాలని కోరుతున్నాను. ప్రాజెక్టులు మొదలైన విషయాలు వారు చూచినట్లయితే, ప్రజలలో ఉత్సాహం జనించ టమే కాకుండా, అనవసర దుర్వ్యయము జరుగకుండా ఉంటుంది. ఉదాహరణకు శ్రీకాకుళంలో ఉన్న సంకిలబ్రిడ్జి విషయం చూడండి, అది పడిపోయిన దని ప్రజలు అంటారు ప్రభుత్వం repair చేస్తున్నామని అంటున్నారు, అది గవర్నరుగారు కూడ చూచారు. అక్కడ ఎంత waste అయిందో గవర్నరుగారు తెలుసుకోనే ఉంటారు ఒకసారి త్రివేదిగారు ఇచ్ఛాపురం వచ్చి C. D. బ్లాకు చూచారు అరతవరకు పూర్తిచేయ్ ఆ బ్లాకులో. త్రివేదిగారు చూచి వెళ్ళిన తరువాత ఆ బ్లాకుకు ప్రాముఖ్యత పెరిగి target limits కూడ function చేయడం జరిగినది.

Social activities కు సంబంధించి గవర్నరుగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే బాగుంటుంది. మా విశాఖపట్టణ జిల్లాలో కుష్ఠురోగం బాగా స్త్రీగా

ఉన్నది. ఇటువంటి వ్యాధి నివారణ చేసే సంస్థలకు సహాయంచేసే నిమిత్తమై గవర్నరుగారికి డిస్ క్రెషనరీ గ్రాంట్సు పెంచుచేయవలసియున్నది అస్పృశ్యతా నివారణ కార్యక్రమములోగూడా గవర్నరుగారు పెంచుగా పాల్గొనినట్లయితే దేశంలో అంటరానితనము తొందరిగా రూపుచూపగలుగుతాము.

మంత్రులు కొన్ని తాలూకాలలోనే పర్యటనలు జరుపుచున్నారు. అయితే మంత్రులకు ఇచ్చిన విజ్ఞప్తులు గురించి ప్రజలకు జవాబులు అందడం లేదు. దీనివలన ప్రజలలో అసంతృప్తి ఏర్పడుతున్నది. ప్రజలు ఇచ్చిన విజ్ఞప్తులపై సత్వరచర్యలు తీసుకొన్నప్పుడే ప్రజలు సంతోషిస్తారు.

ప్రతిపక్షంవారు ఎన్. జి. ఓ లను రాజకీయ స్వప్రయోజనాలకు వినియోగించుకుంటున్నారని విమర్శించడంలో సత్యంలేదు. ఎన్. జి ఓ లను ప్రతిపక్షం వారు instigate చేస్తున్నారనడం సత్యదూరం. ప్రతిపక్షంవారిని నిందించడానికే ప్రభుత్వం ఈ వాదనను తీసుకొనివస్తున్నట్లు కనిపిస్తున్నది. ప్రభుత్వంవారు ప్రతిష్ఠకోసం ప్రాకులాడక ఎన్. జి. ఓ. ల సమస్యను పరిష్కరించవలెనని కోరుతున్నాను.

* శ్రీ జి. నరసింహమూర్తి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన యీ పద్దుపై మాట్లాడడానికి తమరు నాకీ అవకాశం మీయడమే కాకుండా యీ భోజనసే నేను కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలో చేరివందున నన్ను ఇచ్చటకు వచ్చి మాట్లాడమని చెప్పి ప్రత్యేకమైన గౌరవమిచ్చినందుకు తమకు నా హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ చర్చలను పురస్కరించుకొని పలువురు గౌరవసభ్యులు ఎన్. జి. ఓ. ల సమస్యను గురించే చెప్పడం జరిగినది. ఎన్. జి. ఓ. ల పట్ల ప్రభుత్వం ప్రదర్శిస్తున్న విధానం చాలా కఠినమ్ముగాను, నిర్దాక్షిణ్యముగాను ఉన్నదని, వారి కష్టసుఖాలను సానుభూతిపూర్వకమైనా యోచించుటలేదని కొందరు సభ్యులు చర్చలో విమర్శించారు. మరి కొందరు గౌరవసభ్యులు ప్రభుత్వానికి ఉన్నటువంటి సాధక బాధకాలు, వారి ఆర్థిక స్థోమత దృష్టిలో పెట్టుకోవలెనని సూచించారు అయితే యీ విషయంలో నాకుగల అభిప్రాయాన్ని తమద్వారా మనవిచేస్తాను. ఎన్. జి. ఓ. ల ఆందోళనను పురస్కరించుకొని గౌరవమంత్రిగారు [illegible] ప్రభుత్వమూ. లేక తొమ్మండుగురో [illegible]

న్యాయము. ఆ విషయములలో తేడా లేదు. కాని ప్రభుత్వ వ్యతిరేక ధోరణిలో ప్రభుత్వాన్ని అలత్యంచేసే ధోరణితో, వారు పడుచుకొనిపట్లయితే అది ప్రభుత్వానికికాక ఎన్. జి. ఓ. లకు ఎక్కువ నష్టమని తెలియజేస్తున్నాను. వారు నిగ్రహముతో ఏమిచేయవలెనని మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు చెప్పినదానినిబట్టి ఎన్. జి. ఓ. ల పట్ల వారికి సంపూర్ణమైన సానుభూతి ఉన్నట్లు తెలుస్తున్నది. ప్రభుత్వంలోని పెద్దలకు ఎన్. జి ఓ. లు పడుతున్న బాధలు తెలుసును. ఆహారధాన్యాల ధరలు పెరిగినవని, జీవితావసరవస్తువుల వెలలు రోజురోజుకు అధికమౌతున్నాయని, ఎన్. జి ఓ. ల కిచ్చే జీతాలు సరిపడడం లేదని తెలుసు. తక్షణమే కాకపోయినా క్రమానుగతంగా ఒక చక్కని విధానాన్ని పర్పరచుకొని వారికి సహాయము చేయవలెనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉన్నట్లు నాకు తెలుసు. అది చాలా ప్రశంసాపాత్రమైన విషయం. కొన్ని లక్షల మందిగా ఉన్న ఎన్. జి. ఓ. లలో నూటికి ఏ అయిదుగురో ఆరుగురో శ్రీమంతులున్నారు. వారు బి. ఎ. పాస్ అయిన తరువాత ఇంట్లో కూర్చు నేకన్న ఉద్యోగం చేద్దామనే ఉద్దేశంతో ఎన్. జి. ఓ. గా ప్రవేశిస్తారు. వారికి నిజానికి యీ జీతం అవసరం లేదు ఇంటిదగ్గరనుండి డబ్బు తెచ్చుకొంటారు "ప్రభుత్వమిచ్చే జీతాలమీదనే మేము ఆధారపడలేదు సంజీవరెడ్డి మాకన్న భాగ్యవంతుడా? అవసరమైతే రిజిగ్నేషన్ పారేసి పోతాము" అనే దృష్టితో ఉంటారు విశాలాంధ్రలో ప్రవేశించిన ఎన్. జి ఓ. వంటివారు కాకుండా ఉన్న ఎన్. జి. ఓ. లను ఉపయోగించుకుంటున్నారంటే నేను నమ్మలేకుండా ఉన్నాను ఎన్. జి. ఓ. లలో చాలామంది గ్రాడ్యుయేట్సు. డబుల్ గ్రాడ్యుయేట్సు ఉన్నారు. రాజకియపక్షాలు వారిని ఉపయోగించుకొంటున్నవనే దానికన్న, రాజకియపక్షాలనే వారు ఉపయోగించుకొన్నారని చెప్పడం నిజమేమో. ఎన్. జి. ఓ లను ఉపయోగించుకుంటున్నామని ఎవరైనా అనుకుంటే అది వట్టి భ్రమ అని మనవిచేస్తున్నాను. గౌరవసభ్యులు శ్రీ చెన్నా రెడ్డిగారి సూచన ప్రకారము ప్రభుత్వము ఇంకా పెచ్చు ఆదాయము సంపాదించి ఎన్. జి. ఓ. ల జీతాలు, స్కూల్ టీచర్ల జీతాలు కొంతవరకు పెంచే అవకాశం ఉన్నదేమో పరిశీలించాలి. ముఖ్యమంత్రిగారికికూడా ఎన్ జి ఓ ల సమస్యను పరిష్కరించవలెనన్న ఉద్దేశం ఉన్నది. తేడా ఎక్కడాలేదు. ఎన్ జి. ఓ. లకు ఎక్కువ జీతాలు ఇవ్వమని చెప్పేవారు, ఇచ్చేవారు కూడా ఎన్. జి. ఓ. ల పట్ల సానుభూతిని చూపుతున్నపుడు విభేదములకు తావులేదు. కాబట్టి గౌరవసభ్యులు చెన్నా రెడ్డిగారి అధ్వర్యాన ఒక కమిటీని ఏర్పాటుచేసి ఆ కమిటీ సూచనలను అనుసరించి ఎన్. జి. ఓ. లకు జీతభత్యాలను పెంచే ఏర్పాట్లు చేయవచ్చు. ఆ విధముగా చేసినట్లయితే ప్రణాళిక జయప్రదము

కావడానికి యీ ఉద్యోగుల సంపూర్ణసహకారాన్ని పొందడానికి అవకాశ ముంటుంది.

**శ్రీ కె. అప్పారావు (కైకలూరు)**: అధ్యక్షా, ఈ డిమాండును బలపరుస్తూ నేను కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. అందులో ప్రధానంగా ఈ ప్రభుత్వం దేశాన్ని అభ్యుదయపథంలో తీసుకొనిపోతూ ఉంది. అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, అనేక కష్టాలు ఉన్నా అభ్యుదయంలోకే దేశాన్ని తీసుకు వెళ్ళాలి అని ఒక భగీరథ ప్రయత్నం జరుగుతూ ఉందనేది నిర్వివాదాంశముగా నేను చెప్పగలను. బెజవాడలో బయలుదేరితే. అక్కడ Krishna Barrage Scheme అమలు జరుపుతూ ఉండడం కనిపిస్తుంది. Irrigation channels అన్నీ అభివృద్ధి చేస్తున్నారు. దానివెంబడి drainage పథకాలు అన్నీకూడా అమలు జరుగుతున్నాయి. ఆ scheme చూచిన తరువాత, కొంతదూరము వెళ్ళితే బుడమేరు diversion scheme కనిపిస్తూ ఉంటుంది. ఇంకా కొంత ముందుకువస్తే పాలేరుమీద చంకెన నిర్మాణము కనిపిస్తుంది. ఆ మండవీర్లు గొప్ప కృషితో బహుళార్థికాలములో అభివృద్ధిని సాధించారనేది ఈ ప్రయాణం లోనే మనకు కనిపిస్తూ ఉంటుంది. ముఖ్యంగా P. W. D. మంత్రిగారు ప్రతి జిల్లాలో కూడా ఒక Irrigation conference పెట్టి ఆ ప్రాంతములోని parliament సభ్యులను శాసనసభ్యులను ఇతర పెద్దలను సమావేశపరచి అక్కడ ఉన్న సమస్యలన్నీ కూడా స్వయంగా తెలుసుకొని నిర్ణయాలు కూడా అక్కడే చేసే బహుగొప్ప ఆదర్శప్రాయమైనటువంటి అభివృద్ధిని వారు చూపించి ఉన్నారు. కాని ముఖ్యమంత్రిగారు గతములో P. W. D. మంత్రిగా వారికి ఉన్నటువంటి అనుభవము మా డెల్టా area లో ముఖ్యంగా మా ప్రాంత మంతో చాలా ఉపయోగపడుతూ ఉంది. కాలాన్నిబట్టి ఉద్యోగస్తులు మారతారని కొంతమంది విమర్శిస్తూ ఉంటారు. కాని ముఖ్యంగా వరప్రద ప్రాణాధికారులుకూడా కష్టపడి ప్రణాళికలు వేసుకొని వ్యయంతో ఆది శీఘ్రగతిని కృష్ణా-బ్యారేజ్‌ని సాధించారు. తరువాత ఈనాడు, డెల్టా జిల్లాలు ప్రాంతములలో నీరు సక్రమంగా లేనటువంటి ప్రాంతాలలో రైతుల మీద ప్రయాణంచేసి ఆ కష్టసుఖాలు స్వయంగా తెలుసుకొన్నటువంటి Executive Engineer లను, Section officers ను నేను చూస్తూఉన్నాను. దొర బోట్లలో వారు ఉండగా, ఈ రైతులంతా వారిపన్నిధికివచ్చి, వారితో ఎవరు మాట్లాడాలని చెప్పకుండానే, మాట్లాడగల పెద్దవాళ్ళను ఎవరినో తీసుకువచ్చి, వారికి చెప్పటంలోనూ, వారి ఈనాటి మన సమస్యలను తెలుసుకొని, మన ప్రాంతాలకో పర్యటనకై తెలుసుకొంటున్నారు. అదేవిధంగా Planning and Develop-

ment Department ఉన్నది. దానికి డబ్బు చాలా వ్యయంచేస్తూ ఉన్నాము. కాని అంత అభివృద్ధి మనకు కనిపిస్తూఉన్నదా అనే అనుమానం మనకు వస్తూ ఉంటుంది. అయితే ప్రజలలో ఒక కొత్త వికాసాన్ని, ఒక కొత్త చైతన్యాన్ని తీసుకురావాలని గొప్ప ప్రయత్నం అధికారులు చేస్తూనేఉన్నారు. ఇటీవల మా గ్రామంలో నేను స్వయంగా చూచాను. ఒక రోడ్డుపని విషయంలో ఆ రోడ్డు పోస్తూఉంటే, అక్కడ కొంత మలం కన్పడేటప్పటికి అక్కడ ఉన్నటువంటి రైతులు, ఆ గ్రామంలో ఉన్నటువంటి ప్రజలు దానిని తీసివేయడానికి బెరుకుగా feel అయి, ఆ భాగము విడచి మిగతాభాగాన్ని త్రవ్వుతూ ఉన్నటువంటి పరిస్థితులలో, ఒక Agricultural Extension Officer ఆ మలాన్ని పారతో తీసి పారవేశారు. ఆయన కులముతో అవసరం లేకపోయినా చెప్పాలనే అనుకొంటున్నాను. ఆయన ఒక సద్బ్రాహ్మణుడు. Agricutural Extension Officer అనే ఒక చిన్న ఉద్యోగి. అక్కడ ఉన్నటువంటి రైతాంగం, అందులోమ మట్టిలోనే పుట్టి మట్టిలోనే పెరిగిన రైతాంగం బెరుకుగా feel అయినటువంటి ఒక పనిని ఆయన చేశారు. తరువాత Co-operative Department లో ఒక Extension Officer నేనొక విన్నపము చేయగానే కొల్లేటిలో ఒక గ్రామానికి ఒక రోజులో అక్కడికి వెళ్ళి మరునాడే అక్కడ ఉన్నటువంటి సమాచారం నాకు అందచేశాడు. అది ఒక Co-operative society విషయం. దానికి సాధక బాధకాలు తెలుసుకొనుటకు మరునాడే ఆయన ఆ కొల్లేటికి కాలినడకమీద వెళ్ళడం జరిగింది. చాలాకా ఆఫీసులలోను కలెక్టరు ఆఫీసులోను, చాలా జాప్యం ఉన్నదని కాగితాలు కదలడంలేదని వింటూఉంటాము. దానికి contrary గా, ఇవతల కొంతమంది ఉద్యోగస్తులు మన ఇళ్ళకు మన ప్రాంతాలకు వచ్చి మీకు ఏమికావాలి, చెప్పండి, మేము సహకరిస్తాము. అది ఇస్తాము, ఇది ఇస్తాము, అని ఆ గ్రామంలో ఉన్నటువంటి ప్రజలను, ఉద్యోగులను అడిగి వెళ్ళుతూఉన్నారని చెప్పడానికి నేను నిదర్శనాలు చెప్పగలము. రిపిన్యూ డిపార్టుమెంటుకును, P.W.D. డిపార్టుమెంటుకును మధ్య కొన్ని వివాదగ్రస్తమైన విషయాలు వస్తుఉంటాయి. ఐతే కలెక్టర్లు ఇంజనీర్లకు ఆవిభాదాలను పోసి పరిష్కరించటానికి ఎక్కువ శ్రద్ధతీసుకొంటున్నారు. రెండు డిపార్టుమెంటులమధ్య [illegible] చూస్తూనే ఉన్నాము. కాని P.W.D. వారికిని, highways వారికిని వివాదాలు వచ్చినప్పుడు సంవత్సరాలైనా అవి పరిష్కారంకావడంలేదు. P.W.D. వారిని [illegible] highways వారిని ఆజ్ఞాపించ వీరో [illegible] వారిని అడిగితే మాకేమిలేదు. అదీ P.W.D. కర్తవ్యం ఐనగ [illegible] పోనీ పోనీ అంటూ [illegible]

న్నది. బంటుమిల్లినుంచి వెళ్ళాలంటే అబ్బబండి drain మీద వంతెన కట్టవలెను. విషయంగురించి కీర్తిశేషులైన రమణయ్యవాయుడుగారు ఒక పెద్ద file maintain చేశారు. అటు P.W.D. మినిస్టరుతోను, ఇటు Highways Minister తోను; అటు P.W.D. అధికార్లతోను, ఇటు Highways అధికార్లతోను జరిపిన correspondence గురించి, కొన్ని కష్టసుఖాలు వారు నాకు చదివి వినించారు. ఆ వంతెన నిర్మాణం ఇంకా జరగలేదు. అది మంత్రిగారుకూడా చూచారు. బహుశా త్వరలో జరుగుతుందనుకొంటాను. లారీలు, బస్సుప్రయాణీకులు, వాళ్ళుపడుతున్న కష్టము నేను చూస్తూనే ఉన్నాను. అలాగే కోరుకొల్లు నవకూరు మధ్య పెదలంక drain మీద ఈలాగే P.W.D., Highways మధ్య తగాదావచ్చి ఒక District Board road కు చెందిన వంతెన, 7 సంవత్సరాలైంది దిమ్మలుకట్టి. కాని ఆవంతెన నిర్మాణం పూర్తికాలేదు. ఆగతే ఈనాడు చిన్నయెడ్లగాడి, పెద్దయెడ్లగాడి, మన ఏలూరు, కైకలూరు రోడ్డుమీద వంతెనలకు పట్టింది. ఏదో navigation కు ఏర్పాటు చేయాలని P.W.D. వారు అంటున్నారు. అయితే, వాస్తవానికి రోడ్డు 18 మైళ్ళు కైకలూరునుంచి ఏలూరికి, ఆ చిన్న యెడ్లగాడి, పెద్ద యెడ్లగాడిమీద వంతెనలు నిర్మాణంజరిగితే గుడివాడమీదుగా ఏలూరు రావాలంటె, 50, 60 మైళ్ళు వెళ్ళాలి. West Godavari జిల్లాలో, ఆప్రాంతపు ప్రజలు వాళ్ళ district headquarters కు వెళ్ళాలంటె కైకలూరునుంచి దగ్గరదారి అవుతుంది. అది పడవలకాలవగా ఏదో చేయాలని, పెద్దవంతెనలు కట్టాలని irrigation వారు అంటారు. Highways వారేమో అక్కర్లేదు, కుదిమట్టంగా కట్టితే, సరిపోతుందని అంటున్నారట. నిజానికి రోడ్డు ఎప్పుడైతే పడుతుందో, దానిమీద వంతెనలు పడితే, అసలు పడవలమీదవచ్చే సరుకు ఆరోడ్డుమీదకే వచ్చేస్తుంది. లారీలు మూడుగంట్లో సరుకును ఏలూరికి తీసుకొనిపోతాయి. తరువాత పడవప్రయాణం కూడా మేలుగానుండదు. అందుచేత, ఇటువంటివి, మూడువంతెనల నిర్మాణం గురించి విక్రాన్ను మంత్రిగారు ఇవి P.W.D., Highways వారి మధ్య తగాదాలువచ్చి [illegible]

నేను మరొక విషయమే చెప్పదలచుకొన్నాను. అది general disscussion లో చెప్పటకు అవకాశము కలుగలేదు. అది N.G.Os గురించిన విషయమే. అందరూ చెప్పినట్టువంటిదే. వారిపై [illegible] మీ ఈవేళ కొరవలేదు. War time లో [illegible] N.G.O.s గా ఉండి ఈనాడు lower division [illegible] drain చేస్తూ పనిచేసినటువంటివారు [illegible] వారు [illegible]

ఎక్కువ విమర్శకు గురిఅవుతున్నారు. గోపాలరెడ్డిగారుచేసినది ఏమిటి, సంజీవ రెడ్డిగారు చేయనిది ఏమిటి? అని ఒక్కొక్కప్పుడు అనిపిస్తుంది. అయితే గోపాలరెడ్డిగారిలో పాండిత్యం ఉన్నది, చాతుర్యం ఉన్నది, మార్దవం ఉన్నది. N G. O, ల పట్ల సానుభూతికి కొదవలేదని, ధనం అభావంవల్ల చేయలేకుండా ఉన్నామని—అంటూండేవారు. ఆ మార్దవం దురదృష్టవశాత్తు సంజీవరెడ్డిగారిలో లేదు భావంఒకటే ఈ రెండు సంవత్సరాలలో రు 5 కోట్లు అధికంగా పెంచిం చుట జరుగుతుందన్నారు రైతులపై నీటితీరువా రేట్లు రూపాయకు రెండణాలో నాలుగణాలో పెంచినట్లే నేను తీవ్రంగా వ్యతిరేకించేవాడిని. ఈ 5 కోట్లు పెంచుట జరగడంలేదని ఉద్యోగాల వారంటున్నారు. కాని ఇది arithmetical jugglery కాదని, వాస్తవమేనని బ్రహ్మానంద రెడ్డిగారు చెబుతున్నారు. కొంతమంది జీతం రెండురూపాయలు పెరిగినా అది అతిస్వల్పమని, కొంత మందికి అసలే పెరగలేదని ఉద్యోగులు అంటున్నారు. రు. 10, 15 ఎక్కువ పెరిగినవారు, పెరిగినట్లు ఒప్పుకొనుటలేదు. అనేక scales కుదించి సమన్వయం చేసేటప్పుడు anomalies ఉంటాయి. సానుభూతితో పరిశీలిస్తామని బ్రహ్మానంద రెడ్డిగారు చెబుతున్నారు. అడిగితేగాని అమ్మయినా పెట్టదని N. G. Os అడుగు తున్నారనుకోండి ఇకముందు వారు co-operation యిస్తారని, ప్రభుత్వం వారు వారి కష్టసుఖాలు గుర్తించి పరిష్కారంచేస్తారని ఆశిస్తున్నాను ఈ అవ కాశం యిచ్చినందుకు అధ్యక్షులవారికి కృతజ్ఞుడను

శ్రీ ఆర్ నారాయణరెడ్డి : అధ్యక్షా, నేను చాలా క్లుప్తంగా మాట్లాడ దలచుకున్నాను. ముఖ్యమంత్రిగారు చేసిన ఉపన్యాసంపై కొన్ని అభిప్రాయాలు ప్రకటించడానికి ఈ అవకాశం తీసుకొంటున్నాను. ముఖ్యమంత్రిగారి ఉపన్యాసం జాగ్రత్తగా విన్నాను బాగానే ఉన్నది. వారు కొన్ని వాగ్దానాలు చేశారు ఆ ఉపన్యాసాలు మమ్ములను చాల ఇబ్బందులలో పెడుతుంటాయి. ఉపన్యాసంలో చెప్పిన విషయాలు అమలు జరుగుతాయా లేదా? అనే విషయం మాకు సందేహాస్పదంగా ఉంటుంది. వీరి ఉపన్యాసమేకాదు. ప్రధానమంత్రి పండిట్‌జీ చేసే ఉపన్యాసాల్లు చదివికూడ ఉత్సాహపడతాము. కాని అవి సక్ర మంగా అమలు జరుగుతాయా? లేదా? అన్నే సందేహం ఉన్నది. దురదృష్టవ శాత్తు అవి ఉపన్యాసాల వరకే ఉండిపోతున్నాయని చెప్పడానికి చాల విచారి స్తున్నాను. అయితే ముఖ్యమంత్రిగారు యన్. జి. ఓ. ల విషయంలో మాట్లాడి మయ్యబట్టారు. మేము ప్రభుత్వానికి విశ్వాసఘాతకంగా ప్రవర్తించామని వారు సెలవిచ్చారు. ఈ సందర్భంలో యదార్థ విషయాలు మనవిచేస్తాను. ఎమ్మెల్సీ నాయకులు శ్రీ సుందరయ్యగారు ఆకమిటీలో సభ్యులుగా ఉన్నమాట వాస్తవమే. వారిని ఎప్పటి కప్పుడు ఆలోచించినమాటకూడ వాస్తవమే.

కాని మొదట మేము దీనిలో ఉండే విషయాలు అర్థము చేసుకోలేక పోయాము. రిపోర్టు ప్రకటించిన తరువాత, N. G. O లు, యితర మిత్రులు దానిని విమర్శించిన తరువాత దానిలో N G. O. లకు జరిగిన అన్యాయం గుర్తించాము. ఆ అన్యాయము అంతకుముందు గుర్తింపక పోవడానికి కారణము దానిలో ప్రభుత్వం యిచ్చిన అంకెలు నాలుగుకోట్ల పైన N. G. O. లకు వస్తుందంటే మేము విశ్వసించాము. కాని దాని పైన విమర్శలు చూచిన తరువాత అది సత్యము కాదని తేలినది. కనుక మేము మా వైఖరి మార్చుకోవలసివచ్చింది. ఖమ్మంలో మా పార్టీ మహా సభ జరిగింది. అన్ని కమిటీలకంటే ఉన్నత అధికార స్థాయిలో మహాసభ జరిగింది. అందులో ఈ రిపోర్టును దీర్ఘంగా, కూలంకషంగా చర్చించాము. 600 మంది ప్రతినిధులు హాజరైన ఆ మహాసభలో రాష్ట్రకమిటీ తరపున ప్రవేశపెట్టబడిన తీర్మానము, సుందరయ్యగారు ప్రవేశపెట్టారని ఆర్థికమంత్రి గారికి, ముఖ్యమంత్రిగారికి మనవి చేయదలచుకొన్నాను. N. G. O లకు అన్యాయం జరిగిందని, న్యాయం చేకూర్చాలని, అందుకు వారు చేసే న్యాయ బద్ధమైన పోరాటాన్ని, ఆందోళనను బలపరచాలని మహాసభ ఆదేశించింది. దాని ప్రకారం మేము ప్రవర్తిస్తున్నాము. అయితే ఒకటి, రెండు విషయాలలో మా పైన విసురుళ్ళు విసిరారు మేము చేసిన మహాపరాధం ఏమిటి? బండగా కూర్చొనవలెనా? ఒక సజీవపార్టీ ఒక విషయాన్ని మొదట నిర్ణయించి, అది తప్పుగా తేలిన తరువాత దానిని అట్లాగే పట్టుకొని ఉండటమా? లేక అవసరమైన మార్పులు చేసుకొనడమా, అనేది ముఖ్యమంత్రిగారు, ఆర్థిక మంత్రిగారు ఆలోచించాలి. వారు తాము చేసిన తప్పు అంగీకరించి ఆత్మవిమర్శ చేసుకునే బదులు మాపై విరుచుకుపడటానికి ప్రయత్నిస్తున్నారు. ఇది విచార కరమైన విషయం. కమ్యూనిస్టు పార్టీ, యితర ప్రతిపక్షాలు, వారిని (N. G. O. లను) ఉద్రేకపరచి బజారులోనికి ఈడుస్తున్నారనే విధంగా మాట్లాడటం, పరిస్థితులను తెలుసుకొని మాట్లాడటం కాదు. విజ్ఞానవంతులయిన N. G. O. లను బజారులోకి ఈడ్చే శక్తి మా పార్టీకి లేదు. ఒక విషయం మాత్రం గుర్తించాలి. ఈనాడు వారి కుటుంబాల దుర్భరమైన పరిస్థితి ఏ స్వరూప ములో ఉన్నది? వారి జీవన వ్యయం ఎంతవరకు పెరిగింది? Institute of Indian Economics అధ్యక్షులైన కేశవఅయ్యంగారు హైదరాబాదులో 148 % living index పెరిగిందని చెప్పారు. అయినప్పుడు N. G. O. ల పరిస్థితి ఏ స్వరూపంలో ఉంటుందో ఆలోచించి తమ ధోరణిలో మార్పు తెచ్చుకొని వారితో సంప్రదించి, వారి సమస్యలను న్యాయబద్ధంగా పరిష్కరిం

విసురుట తేలిక, సులభము; కాని సమస్యను పరిష్కారం చేసేందుకు పూనుకోవాలి

ముఖ్యమంత్రిగారికి ప్రతిపక్షాలు చేసే సహకారము గురించి wrong conception ఉన్నదని వారి ఉపన్యాసమువల్ల అర్థము చేసుకొన్నాను. ప్రతిపక్ష సభ్యులు యిచ్చే సహకారం అంటే ఏమిటో వారు బాగా పరిశీలించాలని మనవిచేస్తున్నాను. కమ్యూనిస్టు పార్టీవరకు నేను చెప్పగలుగుతాను. ప్రభుత్వం యొక్క వివిధ పథకాలతో సహకరించడానికి ప్రయత్నం చేస్తున్నాము. నాగపూర్ కాంగ్రెసు రిజల్యూషన్‌తో సహకరించడానికి మా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ చేసిన తీర్మానం మొదటి పర్యాయం ముఖ్యమంత్రిగారి దృష్టికి, ఆర్థిక మంత్రిగారి దృష్టికి వచ్చిందేమో నాకు అర్థం కావడం లేదు. మేము చాలా విషయాలలో ప్రభుత్వంతో సహకరించడానికి ప్రయత్నం చేస్తూనే ఉన్నాము కాని చాలా కష్టాలు మా ముందు ఎదుర్కొంటున్నాయి. మేము కొన్ని విషయాలలో సహకరించలేకపోతున్నాము. రాజకీయాలలో భేదాభిప్రాయాలుండవచ్చును. కాని అందరూ కలిసి పనిచేసే అనేక సమస్యలు ఉన్నవి. అయితే ముఖ్యమంత్రిగారి ఉపన్యాసములో ఒక ధోరణి కనబడుతోంది. వారు చేసినదానికల్లా అపోస్టిఫ్. రబ్బరు ముద్ర వేయాలంటే సాధ్యం కాదు. మా సహకారం గురించి ఎన్నో ఉదాహరణలు చెప్పగలను. వెనకటి హైద్రాబాదు ప్రభుత్వం భూసంస్కరణలు చేసింది. అప్పుడు బూర్గుల రామకృష్ణారావుగారి ప్రభుత్వంతో సహకరించడానికి ప్రయత్నం చేశాము. కాని జరిగింది ఏమిటి? కౌలుదార్ల భూములు, భూస్వాములు నిలువుటకొరకు సహకరించాము. అయినప్పటికి నూటికి 50 మంది భూముల నుంచి బేదఖలు చేయబడ్డారు. కౌలుదార్లు కబ్జా వదలి వెళ్ళారు. అయితే దేనికి సహకారం చేయాలంటారు. అని సవాల్ చేస్తున్నాను. భూములు భద్రా లేకుండా చేసినదానికా? అటువంటివిషయాలు వ్యతిరేకించక తప్పదు. మేము సాధ్యమైనంతవరకు ఎక్కడ సహకారం చేయగలుగుతామో అక్కడ సహకరిస్తున్నాము. తప్పనిసరి అయితే వ్యతిరేకించక తప్పదు. అవకతవకలు అన్యాయాలు వ్యతిరేకించక తప్పదు. ఈ clear conception తో ముఖ్యమంత్రిగారు ఉండాలని మనవిచేస్తున్నాను. ఒక్కొక్క పిర్యాయం మాకు అనిపిస్తుంది. మా సహకారమే వారు (nuisance) న్యూసెన్సుగా భావిస్తున్నారు. వీరి సహకారం ఎందుకు? అవసరంలేదు, అనే స్వరూపంగా వారు భావిస్తూంటారేమో.

కారంచేస్తే మేము ప్రజలకు ద్రోహం చేసినవారము అవుతామని బాధపడుతున్నాము అక్కడ తాశిల్దారుద్వారా, రెవిన్యూ డిపార్టుమెంటుద్వారా వసూలు చేయిస్తున్నారు ఐచ్ఛికంగా యిచ్చేవారినుంచి వసూలు చేయిస్తున్నామని యిక్కడ మంత్రులు చెబుతారు. కాని అక్కడచూస్తే నిర్బంధంగా, జబర్దస్తీగా వసూలు చేస్తున్నాగు. సక్రమంగా రసీదులు, సర్టిఫికేట్సు కూడ యివ్వడంలేదు. అనేక ఉదాహరణలున్నాయ్. మా M. L. As. తాపిల్దార్లవెంట తిరిగి వసూలు చేసేందుకు ప్రయత్నించారు. కాని ఈ కష్టాలు ఉన్నాయి. ముఖ్యమంత్రిగారు యీ కష్టాలను తొలగించేందుకు ప్రయత్నిస్తారా అని సవాలు చేస్తున్నాను.

శ్రీ యన్. సంజీవరెడ్డి: 'సవాల్' అనే పదం వాడకుండా ఉంటే బాగుంటుంది It is not a very appealing word. సలహాయిస్తున్నాను. అని అంటే బాగుంటుంది నేను 'సవాల్' చేయలేదుకదా ?

శ్రీ ఆర్. నారాయణరెడ్డి: పరవాలేదు విజ్ఞప్తిచేస్తున్నాను అని అంటాను. ఈ విధంగా ఒరుగుతూంటే 'సహకారం' 'సహకారం' అనడం అంత సమంజసమయినవిషయంకాదు. మేము చాలరోజులనుంచి ఎన్నోవిషయాలలో సహకారం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాము కాని సహకారం తీసుకోడానికి వారు నిరాకరిస్తున్నారు

ప్రభుత్వము డిస్క్రిమినేషన్ చూపించటంలేదని ముఖ్యమంత్రిగారు సెలవిస్తూ రెండు ఉదాహరణలు చెప్పారు. పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీలో సుందరయ్యగారిని అధ్యక్షులుగా తీసుకొన్నామని అన్నారు. ప్లానింగ్ కన్సల్టేటివ్ కమిటీలో ఇద్దరుముగ్గురు ప్రతిపక్షమునకు చెందిన పార్టీలవారిని, బహుశా కమ్యూనిస్టుపార్టీ సభ్యులను తీసుకొన్నారు ముఖ్యమంత్రిగారు ఇట్లా రెండు కమిటీలసంగతి మాత్రమే చెప్పి, మిగతా అనేక కమిటీలను విస్మరించటం సమంజసమైనదా శాసన సభ్యుల హ్యాండ్ బుక్ లో ఉన్న కమిటీలలో ప్రతిపక్షం వారిని తీసుకోవడానికి ఎందుకు ఇష్టపడలేదు. వీనినిగురించి ముఖ్యమంత్రిగారు ఏ జవాబు చెప్పలేదు. ప్రభుత్వపక్షంలో తాలూకా లెవల్ లో ఉండే కమిటీలనుగురించి ప్లానింగ్ మినిస్టర్ గారియొక్క వైఖరియే, దురదృష్టవశాత్తు ముఖ్యమంత్రిగారు వ్యక్తీకరించారు. ప్లానింగ్ మినిస్టర్ గారి వైఖరి ఏమిటంటే "ఈ కమిటీలన్నింటినీ కలెక్టర్ల క్రిందగించాము" అని అన్నారు. అట్లా మేం అంగీకరిస్తున్నామని అనలేదు. [illegible] కనిపిస్తూ [illegible]

మైన అభిప్రాయము ఆవిధంగా జరుగుతున్నదని మేము నిరూపించలేకపోవచ్చు మాజ్లారుకు సంబంధించి ఇద్దరు ప్రతిపక్ష సభ్యుల పేర్లు ఇక్కడకు,- హైదరాబాదుకు పంపించబడ్డాయి కాని, వాటిపైన ఇక్కడ రెడ్ పెన్సిల్ పడ్డది దానిని మేము నిరూపించలేకపోవచ్చును ఎందుకంటే, ఆఫైల్స్ మీముందు పెట్టలేము ముఖ్యమంత్రిగారు ఆరెండు కమిటీలగురించి మాత్రం సెలవిచ్చి, మిగతా కమిటీలుగురించి మాట్లాడకపోవటం నాకు ఆశ్చర్యంగా ఉన్నది పైకమిటీలలో కంటే, క్రింద కమిటీలలో తప్పక ప్రతిపక్షంవారిని వేయటం చాలా అవసరమని అనుకొంటున్నాను

కరప్షన్ గురించి ముఖ్యమంత్రిగారు కొన్ని విషయాలు సెలవిచ్చారు దానికి నేను స్వాగతం ఇస్తున్నాను కాని, వారు లోయర్ లెవెల్‌లో కరప్షన్ లేకుండా చేయుటకు సిద్ధంగా ఉన్నట్లు అగుపడ్డది అదికూడ ఎంతవరకు అమలు జరుగుతుంది. అన్నది మాకు సందేహంగా ఉన్నది.

శ్రీ. యన్. సంజీవరెడ్డి: ఏ లెవెల్‌లో ఉన్ని కరప్షన్ అయినా సరే లేకుండాచేయటానికి ప్రయత్నిస్తాను, అని చెప్పాను.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి: చాలా సంతోషము. అన్ని లెవెల్స్‌లో ఉన్న కరప్షన్‌ను లేకుండా చేయుటకు ముఖ్యమంత్రిగారికి మేము సహాయము, సహకారము చేయటానికి సిద్ధముగా ఉన్నాము. ఈనాడు కరప్షన్ అన్ని లెవెల్స్‌లోను ఉన్నది. కరప్షన్ మంత్రుల లెవెల్‌లో ఉన్నదా, లేదా, లేక, ఏ లెవెల్‌లో ఉన్నది అన్నది మేము స్పష్టంగా చెప్పే పరిస్థితిలో లేము కాని, కరప్షన్ అన్ని లెవెల్స్‌లో ఉన్నదనేది మా అభిప్రాయము డబ్బు తీసుకోక పోవచ్చు, cash రూపకంగా తీసుకోకపోవచ్చు. ఈ నాడు కరప్షన్ ఎన్నో విధాలుగా ఉంటున్నది. ఫేవరిటిజమ్ కూడ ఒక రకమైన కరప్షనే. స్వంతం కొరకు డబ్బు తీసుకోకుండా, ప్రభుత్వ వత్తిడితో పార్టీ కొరకు డబ్బు వసూలు చేయడముకూడ కరప్షనే. కరప్షన్ ఎన్నో స్వరూపాలలో ఉంటుంది మంత్రులు స్వయంగా డబ్బు తీసుకొంటున్నారు, లంచం తీసుకొంటున్నారు; cash రూపంగా తీసుకొంటున్నారు అనేదికాదు పస్వరూపంలో ఉన్నా అది కరప్షనే. అన్ని లెవెల్స్‌లో కరప్షన్ రూపుమాపటానికి, యీ కరప్షన్ భూతాన్ని లేకుండా చేయటానికి ముఖ్యమంత్రిగారు ఏవైనా చర్యలు తీసుకొంటే, మేము సంపూర్ణంగా వారికి సహాయము చేయటానికి సిద్ధముగా ఉన్నామని వారికి మనవిచేస్తున్నాము. ఇదివరకు జరిపిన కరప్షన్ కేసులు పరిశీలించి, దానిని తొలగించేందుకు కమిటీలు ఏర్పాటుచేసి, అధికారుల ఇతరుల యొక్క ఆస్థులనుగురించి పరిశీలనచేయిస్తే బాగుంటుంది అని ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాము పెద్ద పెద్ద ఆస్తులు సంపాదించిన ఉద్యోగులు ఉన్నారు. వారికి

జీతం కొద్దిగాఉంటుంది; కాని ఆస్థులు చాలాపెద్దగా సంపాదిస్తారు. వారు ఎట్లా సంపాదించారనేది పరిశీలించుట యాంటీకరప్షను డిపార్ట్‌మెంట్ వారి కర్తవ్యము. యాంటీకరప్షన్ డిపార్టుమెంట్ యీనాడు లేదు. ఉద్యోగులయొక్క ఆస్థులను, మంత్రులయొక్క ఆస్థులనుకూడ పరిశీలనచేయిస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. మంత్రులు కరప్షన్ చేస్తున్నారనే అభిప్రాయం కాదుగాని, ఒక అపవాదుఉన్నది గనుక, ఆ అపవాదు తీసివేయటానికి, మంత్రుల ఆస్థితో పాటు పెద్దఉద్యోగుల చిన్నఉద్యోగుల ఆస్థిని ఒక కమిటీద్వారా ఒకసారి పరిశీలన చేయించాలని కోరుతున్నాను.

**శ్రీ యన్. సంజీవరెడ్డి :** నేను కమిటి వద్దన్నాను. జడ్జీగారిని వేస్తామని చెప్పానుకదా. గౌ. సభ్యులు ఆరకంగా కోరితే, హైకోర్టు జడ్జిగారిని వేస్తానని కూడా చెప్పాను, మొన్న. నాకేమీ ఆక్షేపణలేదన్నాను. అందుకు నేనే వారికి సలహాఇచ్చాను.

**శ్రీ ఆర్. నారాయణరెడ్డి :** ఇక్కడ జడ్జితోపాటు ప్రజాప్రతినిధులు కూడా ఉంటే బాగుంటుంది వేది నా అభిప్రాయం.

**శ్రీ ఎన్: సంజీవరెడ్డి :** వారు వేది కావాలంటే అది. ఆ సలహాకూడ ఇచ్చాను. కమిటీ ఏర్పాటు చేయాలన్నా సరే; లేదా మనం అపోజిషన్ లీడర్స్ అందరం కూర్చుని స్పీకర్ గారి ఎదుట మాట్లాడుకొందామన్నాను : లేదా హైకోర్టు జడ్జిని కావాలంటే, వారిని ఎపాయింట్ చేస్తామన్నాను. వారు దేనికి సమ్మతిస్తే అది చేయటానికి నేను సిద్ధంగా ఉన్నానని చెప్పానుగా !

**శ్రీ ఆర్. నారాయణరెడ్డి :** ముఖ్యమంత్రిగారు ఆవిధంగా చెబితే చాలా సంతోషమే, వారు చెప్పినదానిని ఖచ్చితంగా అమలుజరపటానికి పూనుకోగలరని ఆశిస్తున్నాను.

అడ్మినిస్ట్రేషన్‌లో ఇంటర్‌ఫియరెన్స్ గురించి చాలామంది మిత్రులు చాలా వివరాలు చెప్పారు. కలెక్టర్స్ కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రిగారు చేసిన ఉపన్యాసం బాగానే ఉంది. ఇక్కడకూడ కలెక్టర్ అమలు జరపాలని వారు చెప్పారు. దానికికూడ నేను స్వాగతం ఇస్తున్నాను. అయితే, ఇప్పటికీ మంత్రుల యొక్క ఉపన్యాసాలు ఏ విధంగా సాగుతున్నాయనేది చెబుతున్నాను. మంత్రులు చేసే ఆ ఉపన్యాసాలు గురించి, అధ్యక్షులవారు ఒక రూలింగ్ ఇచ్చారు. కాని మంత్రి వెంకటసుబ్బయ్యగారి ఉపన్యాసం చదివినప్పుడు [illegible] ఒక వార్త వచ్చింది. వీళ్ళమీద్ద ఎక్షనులు చేస్తానన్నట్టికి [illegible] వారు నల్లగొండజిల్లాలో మాట్లాడినట్లు వార్త వచ్చింది. నేను [illegible] దేమిటంటే — మంత్రులు చెబుతూంటే, ఉన్నవాళ్ళు

చేయటం మానుకోవాలి కావాలంటే, ప్రతిపాదాన్ని నిమర్శించవచ్చు. అంతేగాని, మంత్రులు అధికారయుతంగా వెళ్ళి "మావాళ్ళు చెబితేనే పనులు చేయాలి; ప్రతిపక్షం సభ్యులు చెబితే చేయకూడదు" అనే విధంగా మాట్లాడటం చాల అన్యాయము కనుక కలెక్టర్ లెవెల్‌లోనే కాకుండా, మంత్రుల లెవెల్‌లో కూడ ఈ విధంగా జరగకుండా చేస్తారని ఆశిస్తూ, అధ్యక్షులకు కృతజ్ఞత లర్పిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె సుబ్బారావు (హిందూపూర్-జనరల్). అధ్యక్షా, నేను ఉపన్యాసం చేసేదానికి ముందు ఇక్కడ వ్రాసుకొనేవాళ్ళకు ఒకవిజ్ఞప్తి మీద్వారా చేస్తున్నాను. వారువ్రాసిన ఉపన్యాసంమో మాకుఅర్థంఅవడంలేదు "యివ్వాలి, పోవాలి, పెరగాలి, పెట్టాలి" అనే భాషపెట్టి మాభాష చెడగొట్టి, మమ్మల్ని కూడ చెడగొట్టేటటువంటి వ్యవహారం చేయకూడదని. దానిని తమరు సరిదిద్దాలని నేను ప్రార్థిస్తున్నాను

మిస్టర్ స్పీకర్ ; ఈమధ్య fashion అయినట్లు ఉన్నది. purpose గా గ్రామ్యం వ్రాయాలని అట్లా చేయకుండా వీలైనంతవరకు గ్రాంధికమే వ్రాయండి, Colloqiual గా ఉంటే సంధులు తప్పితే తప్పవచ్చు. ఎప్పుడూ కూడ గ్రాంధికమే ఉపయోగించండి విశేషలింగంగారి style మనకు అచరణీయమైనటువంటిది. ఆప్రకాశం చేయండి అని చెపుతున్నాను.

శ్రీ బి ఎల్లారెడ్డి (బుగ్గారం) : ఎవరు ఏభాషలో మాట్లాడితే అట్లాగే report చేయాలిగాని గ్రాంధికం అని అంటే అది చాల చిక్కు సమస్య.

మిస్టర్ స్పీకర్ : కావాలని యింకా ఎక్కువ దీర్ఘంతీసేవాళ్లు ఉన్నారు.

శ్రీ బి. ఎల్లారెడ్డి : అధ్యక్షా, గ్రాంధికభాషమీద అభిమానం ఉన్నవాళ్ళు ఉన్నారు వాడుకభాష మాట్లాడితే బాగా ఉంటుందనుకొనేవాళ్ళు ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ : వాడుకభాష అంటే ఏమిటి అర్థం? మరి పల్లెటూళ్ళల్లో మాట్లాడేది కాదు. వాడుకభాషఅంటే సాధారణంగా మనంమాట్లాడే భాషలో కొంచెం high level పదాలు మొదలైనవి అక్కర లేదు అనుకున్నాం గాని మరీ ఎక్కువ దీర్ఘాలుతీసి అర్థంకాకుండాపోతే

శ్రీ ఆర్. నారాయణరెడ్డి : సభుండు ఎటూ మాటాడిపో

మిస్టర్ స్పీకర్ : మామూలుగా మనం అంతా గ్రాంధికమే మాట్లాడుతున్నాం అని నా ఉద్దేశం. ఇప్పుడు నేను మాట్లాడుతున్నదంతా గ్రాంధికమే. ఎందుకు కాదు ?

శ్రీ కె. సుబ్బారావు : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు తెచ్చిన 8 పద్దులు సుమారు 6 కోట్ల రూపాయలకు ఉన్నవి. ఈ పద్దులను నేను హృదయ పూర్వకంగా ఆమోదిస్తున్నాను. ఈ పద్దులలో ముఖ్యమైనవి గవర్నరు, మంత్రులు, సభ్యులు, ఉద్యోగులు-జీతాలకు యితర ఖర్చులకు సంబంధించిన విషయాలన్నీ ప్రస్తావనలో ఉన్నవి. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు సారము సంసారము లేనివారు. ఆయన గవర్నరు ఎందుకు అని ప్రశ్నించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : గవర్నరు సారం కోసమా అక్కడ ఉన్నది ?

*Sri N. Sanjeera Reddy :* Rs. 1,37,38,900 only.

శ్రీ కె. సుబ్బారావు : మూడు పద్దులు కోటికి మించినవి. ఇన్ని రూపాయలు ఇప్పుడు ఖర్చు పెడుతున్నాము. వావిలాల గోపాలకృష్ణయ్యగారు 'సారం' అంటే ఏమిటి అన్నారు. సారం అంటే లోకంలో ప్రజల గౌరవప్రతిష్టలను నిలిపేటి శక్తి. ఆ శక్తి లేకుండా గవర్నరు ఎందుకు అంటే—మా ఆంధ్రుల యొక్క కీర్తిని, ప్రతిష్టను పరువును నిలపడానికి మేము పెట్టుకున్న గుర్తు. ఆ గుర్తును గౌరవప్రదంగా చూడడం ధర్మం. 'ఎందుకు' అని ప్రశ్న వేస్తే, నా ప్రతిష్టను నిలుపుకోవడానికి నేను ఏర్పాటు చేసుకున్నటువంటి గుర్తు అని చెపుతున్నాను. అదృష్టవశాత్తు మొదట శ్రీ త్రివేదిగారు తరువాత సదాచార సంపన్నులు, స్వాతంత్ర్యప్రియులు అయినటువంటి ఫచార్ గారు రావడం మన భాగ్యం. వారికి ఖర్చు పెట్టేటటువంటి డబ్బులో ఏ విషయంలోను వెనుకపడకూడదు. అవసరం వచ్చినట్లయితే ఆంధ్రదేశం యొక్క గౌరవం మర్యాదలకు తగినట్లు ఆహ్వానితుల ఆంధ్రులకి తగినట్లుగా ఈ ప్రదేశాలకుకూడా ఖర్చు పెట్టి చక్కగా చేయవలసిందని నేను ప్రార్థిస్తున్నాను.

శ్రీ బి. ధర్మలింగం (నకరకల్) : ఎన్ని లక్షలు ఖర్చు పెడితే అంత గౌరవం వెయగుతుందా ?

నలో బలం లేనప్పుడు వాదులు కొట్లాడుకొని మంత్రులను తిడితే సరిపోతుందనుకుంటాను. ఆ తిట్లను మనం అంతగా గమనించి ప్రయోజనం ఏమీలేదు. ఇందులో సభ్యుల విషయంకూడ ఉన్నది. సభ్యులను గురించి, జీతాలు ఎందుకు ఎక్కువ చేయకూడదు అని ఎవరో తీర్మానం ఇచ్చినారట. అది ఎవరో తెలియదు. జీతం ఎక్కువ చేయవలసిందే. 'ఎందుకు' అని అంటే వావిలాల గోపాలకృష్ణయ్యగారు గృహస్థు కాదు కనుక ఆయనకు తెలియదు. కోటాను కోట్ల ప్రజలకు ప్రతినిధిలుగా యిక్కడ ఉండి పని చేసేటప్పుడు మా ప్రజలు వ్రాసినటువంటి జాబులకు మేము జవాబు వ్రాయడానికి 150 రూపాయలు చాలదు అని నేను వారికి చెబుతున్నాను. కనుక అవసరం వచ్చినప్పుడు, ఆర్థిక స్థితి పెంపొందినప్పుడు.....

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : మేము అన్నింటికి జవాబులువ్రాస్తూనే ఉన్నాం. మా డబ్బు సరిపోతున్నది.

శ్రీ కె. సుబ్బారావు : నేను అదే చెపుతున్నాను. సంసారం లేనివారని, బ్రహ్మచారి అని. దేశంలో చక్కని పరిపాలనకు భాగదారులుగాఉండి ఇందులో ఉండేటటువంటి కష్టసుఖాలను ప్రజలకు చెప్పుకోవాలనేట ట్లయితే అవసరం వచ్చినప్పుడు, 70 కోట్లకు పెరిగినటువంటి ఈ ఆస్తిలో శాసనసభ్యుల జీతాలు ఎందుకు ఎక్కువ చేయకూడదు. చేస్తే అందులో తప్పేమీలేదని చెబుతున్నాను. ఇప్పుడే చేయవలెనని చెప్పేవాడినికాను. ఈ రెండు రోజుల చర్చలలో ముఖ్యంగా గమనించవలసింది N. G. O. లు వాళ్ళ జీతాల గురించి. అది ఒక పెద్ద వాగ్వివాదంగా ఏర్పడి ఉన్నది. అట్లనే సభ్యులలోను వారి జీతాలగురించి కూడ కొంతవాగ్వివాదం జరిగింది. ముఖ్యమంత్రిగారికి నేను ఒక విన్నపంచేయదలచుకున్నాను. సభలో శత్రువులు ఉన్నారు. హిత శత్రువులు ఉన్నారు. మిత్రులు ఉన్నారు. రాజ్యాంగంలో ఎప్పుడూకూడ అందరు సరిసమానులనే నేను భావిస్తున్నాను అనేటటువంటిది రాజనీతికాదు. అది నీతి కావచ్చుగాని రాజనీతి కాదు అని నేను చెబుతున్నాను. ఈదినం మంత్రులకు ఉండేటటువంటి అవకాశం ఏమి? అన్నది. నేను ఎప్పుడూ చెబుతూఉంటే నన్ను వారు అనేకమాటలు పోచ్చరించుతూ ఉంటారు.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి : అధ్యక్షా! On a Point of order. సభ్యులలో ఎవరో శత్రువులు ఉన్నారని వారు అన్నారు. అది వాళ్ళ ఆర్థంకాలేదు.

మిస్టర్ స్పీకర్ : అది కరక్టే. పార్లమెంటరీయే.

శ్రీ కె. సుబ్బారావు : శత్రువులు, హిత శత్రువులు, మిత్రులు ఉన్నా [illegible] ఎక్కువమంది ఉన్నారు.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి : శత్రువులు అని అనవచ్చునా ?

మిస్టర్ స్పీకర్ : అనవచ్చు.

శ్రీ కె. సుబ్బారావు : రాజ్యపరిపాలన సర్వజనులకు ఉపయోగపడే టట్లుగా చేయవలెనేభావం కలగడం మంచిదే.

"పొడిచిన, తిట్టిన, కొట్టిన పడుచుందురు పరమ భాగవతోత్తములు" అన్నారు అది భాగవతధర్మం కావచ్చునుగాని రాజధర్మంమాత్రం కాదని నేను చెబుతున్నాను. రాజధర్మంతో పరిపాలన చెయవలసిందే. అవసరం వచ్చినప్పుడు తన కొడుకే తనకు వ్యతిరేకంగా వ్యవహారం చేసేటప్పుడు కత్తిరించి కాకులకు గద్దలకు పారేయవలసిందని రాజధర్మం. అట్లాగే అవసరం వచ్చినప్పుడు తన రక్తాన్ని ధారపోయవలెను. శిబిచక్రవర్తి తన కండకోసి యిచ్చినట్లు ఇచ్చుటే రాజ్యపరిపాలనలోని రాజధర్మం. Therefore he must have a mind to take and a heart to give blood

ఇక ఉద్యోగస్థుల వ్యవహారాల గురించి 2, 3 మాటలు చెబుతాను. దినదినము వీరి అవాంతరము పెరిగిపోతున్నది. ఈ విచ్చలవిడితనం స్వేచ్ఛా విహారంగావుంది. Liberty has become licence. కాబట్టి ఉద్యోగులు నౌకరులా లేక పరిపాలకులా అనేది నిర్ధారణ చేసుకోవలసిందని మంత్రిగారికి విన్నపం చేస్తున్నాను. వారు నౌకరులు అనేభావన మనస్సులో పెట్టుకుంటే దానికి కావలసిన code of conduct ఏమో, దానికి కావలసిన నీతి నియమపద్ధతి ఏమో ఆలోచించి దానిని సరిగా అమలులో పెట్టే టటువంటి ప్రయత్నం చేయవలె. ఇప్పుడు ఉద్యోగులగురించి యింత వ్యవహారం చేస్తున్నారు. L D. clerck ఉద్యోగానికి నెలకు, యింతజీతం సంవత్సరానికి యింతజీతం పెంచడము అని advertise చేయబడినప్పుడు ఆయన ఉద్యోగానికొస్తాడు. అతను ఉద్యోగిగావచ్చిన అప్పుడు ఏమైన conditions ప్రకారం ఇంక్రిమెంట్లు ధర్మము ఎక్కినవుడల్లా, పిల్లలు పుట్టినప్పుడల్లా జీతం ఎక్కువచేస్తామని advertise చేస్తారా ? ఆలోచనలో ఎక్కడైనా ఉన్నదా ? Security of Service యిస్తున్నారు. వాళ్ళు ఎన్నితప్పులు చేసినా మేము తప్ప చేయలేదని పై అధికారుల దగ్గరకువెళ్లి వ్యవహారం ఋజువుచేసి కొనే అవకాశం ఉన్నది. Servants గా ఉండేటటువంటి వారి అధికారులు ఏమో వారు గుర్తుపెట్టుకోవలెను. 25 సంవత్సరాలు పనిచేసినపై తరువాత pension యిస్తున్నారు. ఈ మూడుయిచ్చి న్యాయబద్ధంగా పరిపాలన చేసే టటువంటి రాజు యొక్క ఆజ్ఞలను శిరసావహించి పనిచేసినదానికి ఏర్పాటు చేసినటువంటి నౌకరులేవాళ్ళు "Services, Servitude" అన్నారు. ఉద్యోగస్థులు అని పేరుచెప్పి ఒక్కరూపాయి [illegible]

నప్పటికి నరే రెవెన్యూబోర్డు మెంబరుఅయిన నరే రెవెన్యూ సెక్రటరిఅయినా నరే ఉద్యోగిఅని భావించి ఈమూడు సిద్ధాంతాలకులోబడి, ఎవరెవరిని ఏవిధంగా అదుపులో పెట్టవలెనో యోచించి మంత్రిగారు రాజ్యపాలన చేయవలెను. న్యాయ వివక్షత · ధర్మ పరిపాలన కావాలనుకుంటే శత్రువులు, మిత్రులు అనే భేదం లేకుండా అందరిచేత గట్టిగా పని చేయించేటటువంటి పద్ధతిని నేర్చుకోవలెను. ఇంతమాత్రం చేత N G O లకు అధికారం లేదా ? అడిగే హక్కు లేదా అంటే అడిగేహక్కు ఉన్నది. అడగవలసిందే. అంతే. ఇవ్వక పోతే మేము strike చేస్తామని అనేవారు unfit to be servants అని మాత్రం నేను చెప్పుతున్నాను.

అధికారులకు నౌకర్లకు "choice of profession and choice of life are the same" అని నేనెప్పుడూ చెబుతూ వుంటాను. You have chosen this profession. I have chosen this profession and the Minister has chosen this profession. మూడ్ చేసుకునేప్పుడే బుద్ధి వుండవలసినది. ఎవరైనా ఒక స్త్రీని పెండ్లాడిన తరువాత ఆమెను నేను విడిచిపెడతాను అంటే మీదకు వచ్చిపడుతుంది గ్రహాచారం. ఇష్టమైతే డైవోర్స్ ఇవ్వవచ్చు. అంతమాత్రంచేత బెదిరించి, బుకాయించి, వ్యవహరించి, 'నేను యిది చేస్తాను' అనేది ధర్మం కాదు. నీతికాదు పరిపాలనా సీతి కాదు. మెత్తని హృదయము కలిగి 'శత్రువును నేను ఆహ్వానిస్తాను' అని చెబితే అది రాజకీయములో ఒక దోషము దానిని పరిపాలన చేసుకొనవలసినదని మంత్రిగారికి చెబుతున్నాను.

ఎన్. జి. ఓ. లకు యీ దినము కష్టములు వచ్చినవి. నేను ఒకటి చెబుతాను. ఎవరికీ జీతాలు పెంచకండి. వారికి కావలసిన రైస్, డాల్, ఫ్యూయిల్, సుగర్, కాఫీ పౌడర్ మొదలైన ఆహారపదార్థాలు సప్లయి చేయండి. ఇందుకు ఇరవై లక్షల రూపాయిలైనను సరే—వారికి యివ్వవలసినది ధర్మము. వారికి వుండే కష్టములు నివారణ చేయవలసినది ధర్మమే. ఆయన ఏవరో చెప్పినారు,—'కుటుంబ పరిస్థితిని గమనించి'...అని. వీళ్ళ చేతికి డబ్బు యిస్తే సినిమాలకు, సిగరెట్లకు, త్రాగడానికి పోతుందని చెబుతున్నాను. కుటుంబములకు పోదు. కుటుంబములకు పోవలసినదని కోరిక వున్నట్లయితే నేను యింతకు ముందు చెప్పినట్లు ఆహారపదార్థములను సప్లయి చేయండి, కొరికలు తీరు చాల వుంటాయి. ఒక లక్ష రూపాయలు కావలెనువది కూడ కోరికయే.

టీచర్సు గురించి చెప్పినారు. ఈ దినము టీచర్సుకై ఎక్కువలేవి అభిమానముతో కలిగి ప్రవర్తించు పెద్దమనుష్యులు చాల మంది అయినారు. టీచర్సు పరిస్థితి నేను చెబుతాను ఈ దినం, ఒక ఎలిమెంటరీ స్కూల్ టీచరుకు

